# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 4 సంచిక - 05 కృష్ణా/విజయవాడ మే - 2023 పేజీలు - 36 రూ.20.00

## మే డే ఉద్యమాలకు స్ఫూర్తి



మార్గదర్శి
దాచూరి రామిరెడ్డి




## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

# ప్రాతినిధ్యాలు


పాఠశాల విద్య కమీషనర్ వారికి


గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్‌కి


స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ వారికి


జాయింట్ డైరక్టర్ వారికి


జాయింట్ డైరక్టర్ వారికి


డైరక్టర్ ట్రజరీ & అకౌంట్స్ వారికి


రాష్ట్ర కార్యాలయం మే డే



రాష్ట్ర కార్యాలయంలో దాచూరి రామిరెడ్డి వర్ధంతి


ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి, అధికారుల సమావేశం


విద్యాశాఖ మంత్రికి ప్రాతినిధ్యం చేస్తున్న రాష్ట్ర ప్రధాన బాధ్యులు

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్

నక్కా వెంకటేశ్వర్లు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| మనమూ ... చదువుదాం | - 04 |
| దాచూరి బాటలో పయనిద్దాం | - 05 |
| ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ .... | - 07 |
| నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్.... | - 09 |
| గాయపడిందా మనోభావం (కవిత) | - 09 |
| యుటియఫ్ ప్రాతినిధ్యాలు | - 11 |
| సదస్సులు - సమావేశాలు | - 13 |
| ఫ్యాప్టో నిరసనలు | - 15 |
| జ్యోతిరావ్‌పూలే జయంతి | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| బాబు జగజ్జీవన్‌రావ్ జయంతి | - 20 |
| దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి | - 21 |
| డా॥ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు | - 25 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 28 |



| | | | |
|---|---|---|---|
| 5 సం॥ చందా | : | ` | 850-00 |
| 2 సం॥ చందా | : | ` | 375-00 |
| సం॥ చందా | : | ` | 200-00 |

**Union Bank Online**
**A/c No. 34640201002502 7**
**IFSC Code : UBIN0534641**



**ఐక్యఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

పాఠశాల విద్యారంగంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆ మార్పులు బాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టానికి లోబడి ఉండాలి. భారత రాజ్యాంగంలోని 45వ ఆర్టికల్ 6 నుండి 14 సం॥ల వయస్సు కలిగిన బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అమలు చేయాలి. ఈ చట్టం అమలులోకి వచ్చి 13 సం॥లు అయినా నేటికి చట్టం ప్రధాన ఉద్దేశం నెరవేరలేదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో 6% నిధులు విద్యాభివృద్ధికి కేటాయించాలి. అయినా చాలీచాలని నిధుల కేటాయింపుతో సరిపెడుతున్నారు. ఉపాధ్యాయుల కొరతతో పాఠశాల విద్యారంగం అస్తవ్యస్తంగా తయారు అవుతున్నది. చట్టం అమలులో భాగంగా బడి ముఖం చూడని పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు ఉద్దేశించిన పథకం సమగ్ర శిక్షా అభియాన్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ఎందుకు కొరగాకుండా పోతున్నది. విద్యాహక్కు చట్టం సెక్షన్ 12 ప్రకారం దేశంలోని ప్రతి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు ప్రతి విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతి ప్రవేశాల్లో 25% సీట్లు బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలి. కాని దేశంలో, ఇటు రాష్ట్రంలో కూడా ప్రైవేట్ పాఠశాలలు ఈ చట్ట నిబంధన అమలు చేయడం లేదు.

ప్రాథమిక స్థాయిలో వివిధ పాఠశాలల్లో పిల్లల ప్రవేశాలకు చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం ఎలాంటి ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించకూడదు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశం కోసం ఎలాంటి క్యాపిటిషన్ ఫీజులు ఏ రూపంలోను వసూలు చేయకూడదు. కాని చట్ట నిబంధనలు బేఖాతరు చేస్తూ ఎంట్రిన్స్ పరీక్షలు, అడ్మిషన్ ఫీజు, ఇతర ఫీజులు విచ్చల విడిగా వసూలు చేస్తున్నాయి.

విద్యాహక్కు చట్టం సెక్షన్ 25 ప్రకారం పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను మొదటగా భర్తీ చేయాలి. కాని దేశ వ్యాప్తంగా 9 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోను విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి మేరకు వేలాది పోస్టులు ఖాళీగా వున్నాయి. చట్ట నిబంధనల మేరకు వాటిని భర్తీచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలి.

ఇటీవల ప్రకటించిన నూతన విద్యా విధానం-2020లో పలు అంశాలు విద్యాహక్కు చట్టంలోని నియమాలకు భిన్నంగా ఉన్నాయి. కొనసాగింపుగా నూతన జాతీయ కరికులమ్ ఫ్రేం వర్క్ డ్రాఫ్ట్ -2023ను విడుదల చేసారు. పాఠ్య పుస్తకాలలో సిలబస్ భారం తగ్గించాలనే పేరుతో పలు చారిత్రక అంశాలు తొలగించే పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి.

ఒక దేశం, ఒక రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన రంగం పాఠశాల విద్యారంగం. అలాంటి విద్యారంగం పట్ల, చట్టాల అమలులో పాలకుల నిర్లక్ష్య ధోరణి, వివక్షపూరిత వైఖరి మారాలి. విద్యాహక్కు చట్టం లక్ష్యాలు నెరవేరేలా ఉపాధ్యాయుల, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం ఏకత్రాటిపై నిలవాలి. ఈ మే డే స్ఫూర్తితో పాలకులు విద్యాహక్కు చట్టాలను గౌరవిస్తూ అమలు పరిచేలా మనమందరం విద్యారంగ, ఉపాధ్యాయ ఉద్యమాల్లో భాగస్వాములు కావాలి.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMAR RAJA**

# మనమూ...చదువుదాం



**ఎన్.వెంకటేశ్వర్లు**
UTF రాష్ట్ర అధ్యక్షులు

అధ్యయనం చేయకుండా అధ్యాపన చేయడం అసాధ్యం. ఎవరో చెప్పింది విని, ఎదుటివారికి చెప్పాలని అనుకుంటే దానిలో సమగ్రత ఉండదు. మరెవరో అభిప్రాయాలను మనం క్యారీ చేసినట్లుగా మాత్రమే ఉంటుంది. దీనివల్ల వినే వ్యక్తులకు ఏమీ ఉపయోగం ఉండదు. అసలు ఇంతకీ ఏం అధ్యయనం చేయాలి? అధ్యయనం ఎందుకు? అధ్యయనం చేయకపోతే బ్రతకలేమా....

ఈ మధ్య ఒక పుస్తకాన్ని నేను చదివాను.. మార్క్సిజం తెలియకపోతే పుట్టిన వారు పుట్టినట్టుగానే చనిపోయినట్లు లెక్క అని ఒక కవయిత్రి రాసిన మాట జ్ఞప్తికి వస్తోంది. జంతు సంస్కృతి నుంచి మనిషి విడువడి మానవుడిగా రూపాంతరం చెందే క్రమంలో ఎన్నో అంశాలను పరిశీలించి, నేర్చుకుని, చుట్టూ ఉన్న పరిసరాలను అధ్యయనం చేయడం ద్వారా మానవులు ఈ రూపానికి వచ్చారు. కనుక అధ్యయనం లేకుండా ఉండి ఉంటే మనిషి.. జంతువు లాగానే ఉండేవాడు, రూపంలో మనిషైనా కొన్ని అంశాల్లో జంతువుగానే వ్యవహరిస్తున్నారు కదా అనే వాళ్ళు కూడా ఉన్నారు. కావచ్చు కానీ అందది మనుష్యులను ఓకే గాటన కట్టడం సరికాదు.

చుట్టూ ఉన్న పరిసరాలు, సమాజంలో జరుగుతున్న మార్పులను, శాస్త్రీయ దృష్టితో పరిశీలించడానికి, స్పందించడానికి, అధ్యయనం అవసరం. పరిశీలించడానికి, స్పందించడానికే కాదు జరుగుతున్న మార్పులలో జోక్యం చేసుకొని, వేగంగా మార్పులు చెందడానికి, జరిగే మార్పులు ఆ సమాజం మొత్తానికి ఉపయోగపడేదిగా ఉండడం కోసం అధ్యయనం అవసరం. **వాడకపోతే ఇనుము, చదవక పోతే మెదడు తుప్పు పట్టిపోతుంది.** డార్విన్ పరిణామక్రమం, భగత్ సింగ్ ... తప్పు పదాలుగా మారుతాయి. ఆ మాటకొస్తే సైన్స్ పెద్ద బూతుపదంగా మారిపోతుంది. బట్టి పద్యాల పద్ధతే మన భవిష్యత్తుగా మారిపోతాయి. ప్రశ్నించే తత్వం, ఆలోచించే మెదడు లేకుండా చేయాలంటే పుస్తకాలు చదవకుండా ఉండనిస్తే చాలు.

## చదవడం లో దృక్పథం

**మనిషి నిటారుగా నిలబడ్డాడు... కాదు.... నిటారుగా నిలబడ్డ వారిని మనిషి అన్నాము...** దీనిలో ఏది వాస్తవం. **శ్రమ మానవ ప్రగతికి మూలం ...కాదు... డబ్బే సర్వస్వం....** దీనిలో ఏది నిజం ..పేదవారందరూ సోమరిపోతులు, తెలివి తక్కువ వారు అందుకే పేదలుగా మిగిలిపోయారు. ఇది నిజమా... **సంపద సృష్టికర్తలు శ్రామికులా? కార్పొరేట్లా?** ఇందులో ఏది నిజం... తెలుసుకోవడం ఎలా.. నేను ఫలానిదే వాస్తవం, శాస్త్రీయం అని చెబితే నా అభిప్రాయాన్ని మీ అందరి మీద రుద్దిన వాడిని అవుతాను. మీరే కొన్ని అంశాలు పరిశీలించి, పుస్తకాలు చదివితే, చదివిన దానిని ప్రస్తుతం ఉన్న సమాజానికి అన్వయించుకుంటే, ఒక దృక్పథం ఏర్పడవచ్చు. శ్రామికులా... కార్పోరేట్ లా.. ఎవరి పక్షం ... ఏది వాస్తవం. ఈ వేసవిలో ఒక అభిప్రాయానికి రావడానికి చదువుదాం. ఇప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చిన వారు మరింత స్థిరపడటానికి చదువుదాం.

## ఏమి చదవాలి

ప్రతి వస్తువు ఉత్పత్తి మానవ శ్రమ ద్వారానే జరుగుతుందని మనిషి ఈ రూపం తీసుకోవడానికి శ్రమ కీలకమని చెప్పడానికి ప్రయత్నం చేసిన పుస్తకం... **వానరుడు నరుడుగా కార్యక్రమంలో శ్రమ పాత్ర.** దీన్ని కొద్దిగా అవగాహన చేసుకుంటూ చదివితే మానవుడి ఈ రూపం రావడానికి ఏదీ కారణమో ఒక స్పష్టత ఏర్పడటానికి అవకాశం ఏర్పడుతుంది ...మనిషి పుట్టి ఎదుగుదల క్రమంలో తను చేస్తున్న కర్మాగారం (పనిలో) లో ఎలాంటి సంఘటన ఎదురవుతాయి. వాటిని అధిగమించి నిరుత్సాహ పడకుండా, తన చుట్టూ ఉన్న వారిని సంఘటిత పరుస్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎలాంటి కృషి చేయాలని అని చెప్పిన **అమ్మ నవల.**

తన చుట్టూ ఉన్న ప్రపంచంలో మమకారాలు మానవీయ విలువలు స్థానంలో, మార్కెట్ విలువలు చుట్టూ మనిషిని తిప్పి, తన లాభాలను పెంచుకోవడానికి పెట్టుబడిదారులు మనుషుల మనస్తత్వాన్ని ఎలా మలుస్తారో, తెలియజెప్పే పుస్తకం పెట్టుబడిదారీ సైకాలజీ. ఈ మూడు పుస్తకాలను ఈ వేసవిలో చదువుదాం. మిత్రులకు అధ్యాపన చేద్దాం.

## చదవడానికి సమయం లేదు

నిజమే కదా... ఎన్ని పనులు... ఫోన్ చూడకపోతే చచ్చిపోయినట్లు అనిపిస్తుంది. సమయం అంతా సోషల్ మీడియాలోనే. వారంలో ఒకరోజు ఆరోగ్యం కోసమని రకరకాల కార్యక్రమాలు చేస్తుంటారు.అధ్యయనం చేయడం కోసం వారంలో రెండు రోజులు సెల్ ఫోన్ ని పక్కన పెడదామా.... ప్రయాణాల్లో ఖాళీగా కిటికీ బయటకు చూస్తూ గడుపుతాము... ప్రయాణంలో ఒక గంట చదువుదామా.... రాత్రి పూట పడుకోబోయే ముందు టివిలు చూడటం మాని ...ఒక గంట పుస్తకం చదువుదామా.. ఈ వేసవి సెలవుల్లో ఈ పని చేద్దామా.. మనతో పాటు మన కుటుంబ సభ్యులను చదవడానికి అలవాటు చేద్దాం. చదవడంలో పోటీ పడదాం. ఎంత ఆనందంగా ఉంటుంది. చెప్పడం కాదు గాని చదవటం ప్రారంభిస్తే... అదొక మత్తులాగా మరంత చదవాలని, ఇంకా లోతుల్లోకి పోవాలనే మాదుర్యాన్ని అనుభవిస్తాము. ఈ **సమాజపు గమనం గతంలో ఎటుందో.. ఇప్పుడు ఎటు పోతుందో.. భవిష్యత్తులో ఎటుపోవాలో** నిర్ధారించుకోవడానికి మనమూ. చదువుదాము.

# దాచూరి బాటలో పయనిద్దాం



పి.బాబురెడ్డి
మాజీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

అమరజీవి దాచూరి రామిరెడ్డి గారు మరణించి అప్పుడే ఏడేళ్లు గడిచిపోయింది. ఇప్పటికీ మన మధ్యలో ఉన్నట్లే మనల్ని నడిపిస్తున్నట్లే ఉంటుంది. యుటిఎఫ్ సమావేశాలైనా, సభలైనా, శిక్షణా తరగతులైనా ఆయనను తలుచుకోకుండా, ఆయన నేర్పిన అంశాలను గుర్తు చేసుకోకుండా ఉండలేము. రామిరెడ్డి గారి జీవితం ఉపాధ్యాయ ఉద్యమంతో అంతగా పెనవేసుకుపోయింది. నిజాయితీతో, త్యాగాలతో, స్పష్టమైన లక్ష్యంతో ఆయన సంఘాన్ని నిర్మించటం వల్ల, ఇప్పటికీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేలాది మంది హృదయాల్లో చిరంజీవిగా నిలిచిపోయారు.

### సంఘ నిర్మాణంలో...

ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా, సమైఖ్యవాదానికి అనుకూలంగా, అంతర్గత పోరు సాగించి 1974 ఆగష్టు 10లో యుటిఎఫ్ ఆవిర్భావానికి కృషి చేసారు. యుటియఫ్ ఏర్పడే నాటికి ఉన్న ఉపాధ్యాయ సంఘాలు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితంగా ఉండేవి. యుటిఎఫ్ ఏర్పడిన తర్వాత రాష్ట్రమంతటా తిరిగి ఆయా ప్రాంతాల్లోని ఉద్యమ సహచరులను సమన్వయం చేసుకుంటూ, అన్ని జిల్లాల్లో ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ శాఖలు ఏర్పాటు చేయడానికి కృషి చేశారు. ఎక్కడికి వెళ్ళినా కార్యకర్తలని ఆప్యాయంగా పలకరించేవారు. కార్యకర్తల కుటుంబాలతో కలిసి మంచి చెడ్డలు మాట్లాడి వారిలో ఒకరుగా కలిసిపోయేవారు.

కార్యకర్తలే సంఘానికి పునాది, కార్యకర్తలు అంటే కేవలం పనిచేయడం మాత్రమే కాదు, సమాజ గమనం పట్ల, పాలకుల స్వభావాల పట్ల ఒక స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, వారిని చైతన్య పరిచేందుకు శిక్షణ తరగతులు నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. అందువలనే వేలాదిమంది కార్యకర్తలను తయారు చేశారు.

### పోరాటాలలో ...

సభలు జరిగినా, పోరాటాలు జరిగినా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను సమీకరించి చైతన్య పరచాలనే వారు.

మన రాష్ట్ర మహాసభలు చూస్తే ఒక్కొక్క మహాసభకు ఒక్కో ప్రత్యేకత ఉంది. ప్రకాశం జిల్లాలో వేలాది మందిని సమీకరించి ప్రాంతాల వారీగా జరిపిన విద్యా సదస్సులే పెద్ద ఉదాహరణ.

తన పర్యటనలో సమస్యలు సేకరించి పోరాటాల రూపొందించడంలో దిట్ట. స్థానిక పోరాటాలు ఎక్కువగా జరిగేలా ప్రోత్సహించే వారు.

ఏ పోరాటంలో అయినా సురభి కంపెనీలా ఎప్పుడు పాల్గొనే వారే పాల్గొనడం కాదు. సమస్యలు ఉన్న వారిని కదిలించాలి, ఎక్కువ మందిని సమీకరించాలి అని నిత్యం చెప్పేవారు.

పోరాటాల్లో, సభల్లో, సమావేశాల్లో పాల్గొనడం ద్వారా ఉపాధ్యాయులను చైతన్య పరచడమే కాదు, కార్యకర్తలుగా, నాయకులుగా ఎదుగుతారని చెప్పేవారు. అవినీతి వ్యతిరేక పోరాటాల్లో ముందుండాలని, ఎక్కడ అవినీతి అధికారులు, రాజకీయ నాయకులు ఉన్న ప్రాంతాల్లో మనం చురుగ్గా కదలాలని, ఇదే ఇతర సంఘాలకు మనకు పెద్ద తేడా అని చెప్పేవారు.

ప్రాతినిధ్యాలలో, చర్చలలో అయినా ఎదురుగా ఉన్నది ముఖ్య మంత్రి అయినా, మంత్రులైనా, ప్రభుత్వ కార్యదర్శులైన, ఏ స్థాయి అధికారులైనా సంఘం అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పడంలో ఆయన ధైర్యం, సమయస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం.

అలాగే సంఘం నిర్మించడంలో ఎంత కష్టపడి పని చేశారో సంఘానికి ద్రోహం చేసేవారి పట్ల కూడా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించే వారు.

యుటిఎఫ్ కార్యకర్తలు, సభ్యులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆశయంతో కుటుంబ సంక్షేమ పథకం రూపొందించి ప్రకాశం జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి, అనంతరం నెల్లూరు, తూర్పుగోదావరి జిల్లాలో ప్రారంభించారు. అదే స్ఫూర్తితో ఈ నెల 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ సంక్షేమ పథకాన్ని ప్రారంభించింది. ఉపాధ్యాయ ఉద్యమం రాష్ట్రస్థాయిలోనే కాదు అఖిల భారత స్థాయి ఉద్యమంగా మార్చాలని దేశం అంతటా పర్యటించి ఎస్‌టిఎఫ్ఐ ఏర్పాటు చేయడంలో రామిరెడ్డి ఎనలేని కృషి చేశాడు. ఎస్‌టిఎఫ్ఐ మొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

### నేటి విద్యారంగం ...

నేడు మారుతున్న పరిణామాల్లో దేశంలో, రాష్ట్రంలో విద్యా విధానం కార్పొరేటీకరణ కావడమే కాదు, కమ్యూనిలైజేషన్ జరుగుతోంది. నూతన విద్యా విధానం పేరుతో విద్య కేంద్రీకరించ బడుతూ, విద్యార్థుల్లో అంతరాలు పెరిగేందుకు దోహదం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సిబిఎస్‌సిలో ఉన్న డార్విన్ సిద్ధాంతం సిలబస్ నుంచి తొలగించి, అశాస్త్రీయమైన భావాలతో ఉన్న వాటిని చేర్చడం చూస్తే, రాబోయే రోజుల్లో విద్యావిధానంలో ఎలాంటి మార్పులు రానున్నాయో స్పష్టం అవుతుంది.

రాబోయే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 6 రకాల పాఠశాలల విధానంతో ప్రాథమిక వ్యవస్థను చిన్నా భిన్నం చేయబోతోంది. వేలాది పాఠశాలలు మూతబడి,పెద్ద సంఖ్యలో పోస్టులు రద్దు కాబోతున్నాయి. విద్యా వ్యవస్థలో కూడా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, మినిమం టైం స్కేలు టీచర్లు, గెస్ట్ ఫ్యాకల్టీ లాంటి వారు వస్తున్నారు. రెగ్యులర్ పోస్టుల నియామకాలు లేవు. పోరాడి సాధించుకున్న ఆర్థిక హక్కులు రద్దవుతున్నాయి. ఉన్న పెన్షన్ పోయింది. పిఆర్‌సి, డిఏలు ఇతర సౌకర్యాలు సాధన కోసమే కాదు నెల జీతం కోసం కూడా పోరాటం పరిస్థితిలు ఏర్పడుతుంది. ఈ పరిణామాలన్నింటిని దాచూరి నేర్పిన

# రామిరెడ్డి ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలి

యుటియఫ్ ఉద్యమ నేత, యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి గారి 7వ వర్ధంతి సభ రాష్ట్ర కార్యాలయం, విజయవాడలో జరిగింది. తొలుత రామిరెడ్డి గారి చిత్రపటానికి రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.కుసుమకుమారి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో కుసుమ కుమారి ప్రసంగిస్తూ ఐక్యఉపాధ్యాయ ఫెరేషన్ ఆవిర్భావం నుండి సంఘ అభివృద్ధికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రామిరెడ్డి గారు ఎనలేని కృషి చేసారన్నారు. ఆయన స్ఫూర్తిగా తీసుకుని పోరాట పంథా కొనసాగించాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ ప్రసంగిస్తూ రామిరెడ్డి ఆశయ సాధనకు యుటియఫ్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్ రాజా ప్రసంగిస్తూ రామిరెడ్డి గారు నిరాండబరత, నిజాయితీ, ఆదర్శం కలగలిసిన నిబద్ధత కలిగిన నాయకుడని అన్నారు. అఖిలభారత స్థాయిలో ఉద్యమాన్ని నిర్మించేందుకు అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలను ఒక తాటిపైకి తెచ్చి ఎస్‌టిఎఫ్ఐ స్థాపించారన్నారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ, నాయకత్వ విషయాల్లో రామిరెడ్డి గారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అదే ఆయనకు ఇచ్చే నివాళులన్నారు.

రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు ప్రసంగిస్తూ యుటియఫ్‌గా, ఫ్యాప్టోగా రీగ్రూపింగ్ స్కేళ్ళు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం తదితర విజయాలు ఆయన నాయకత్వంలో జరిగిన ఉమ్మడి పోరాట విజయాలు అన్నారు.

ఇంకా సభలో యుటియఫ్ సీనియర్ నాయకులు కె.సంజీవ రెడ్డి, ఎ.కృష్ణ సుందరరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందర్య, ఎ.గోపాలకృష్ణ, సాయిరున్నీసాబేగం, ఎం.శ్రీనివాసరావు, కె.భగీరధీ, విజయవాడ సిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, భరత్, జోగిరాజు, రమేష్, రవి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోరుబాటలో సగటు ఉపాధ్యాయులను చైతన్యపరచి, సమీకరించి, ప్రతిఘటించాలి. సమస్యల పరిష్కారానికి సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు అర్ధమయ్యేటట్లు చెప్పేదానికి కోసం నిరంతరం స్టడీ సర్కిల్స్, శిక్షణా తరగతులు, సెమీనార్‌లు, సదస్సులు నిర్వహించాలి.

మనమే కాదు విద్యారంగంలో ఉన్న అన్ని రకాల ఉపాధ్యాయుల సంఘాలను, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్లను కూడా కలుపుకొని పోరాడాలి. అందుకు యుటిఎఫ్ ప్రధాన భూమిక పోషించాల్సిన సమయం ఇది.

**దాచూరి బాటలో ...**

పరిశీలించటం, ప్రశ్నించటం ద్వారా చైతన్యం పొందటం, సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడటం, పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించటం, ఎన్ని అటుపోటులు ఎదురైనా, నిర్బంధాలు ప్రయోగించినా సస్పెన్షన్‌లు చేసినా అనుకున్న లక్ష్య సాధన కోసం పనిచేసే కార్యకర్తలను తయారు చేయటం ప్రధాన కర్తవ్యంగా తీసుకోవాలి.

రామిరెడ్డి గారి వారసులం అంటే సమాజాన్ని నిరంతరం అధ్యయనం చేయాలి. శాస్త్రీయ దృక్పథంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. కార్యకర్తలను తన కుటుంబ సభ్యులుగా భావించే మానత్వపు విలువలు ఉండాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లను చైతన్య పరచాలి. పాలకులు చేపట్టే విద్యావ్యతిరేక విధానాలు, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు పట్ల ఉద్యమాలను పెంచాలి. దీని కోసం రామిరెడ్డి గారు ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ వారి బాటలో పయనిద్దాం... ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కుందాం... నూతన నాయకత్వాన్ని తయారు చేసుకుందాం.

**జోహార్ కామ్రేడ్ దాచూరి**

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వాని స్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి.

అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి వుండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి. **- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

## పాఠకులకు గమనిక

**సంపాదకవర్గంమెయిల్ :** ikyopadhyaya1975@gmail.com లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్యఉపాధ్యాయ చందా నంబరు తప్పనిసరిగా వ్రాయాలి.

ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ/మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయా లను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు

**- సంపాదకవర్గం**

## ఉపాధ్యాయ సంఘాలతో ...

# విద్యాశాఖ మంత్రి సమావేశం



కె.ఎస్.ఎస్.ప్రసాద్
UTF రాష్ట్ర ప్రధానకార్యదర్శి

మే 5న పాఠశాల విద్యాశాఖ మంత్రి వివిధ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యాశాఖ డైరక్టర్ కె.సురేష్‌కుమార్, అడిషనల్ డైరక్టర్ పి.పార్వతి, జాయింట్ డైరెక్టర్ ఎం.రామలింగం, సమగ్ర శిక్ష ప్రాజెక్ట అధికారి శ్రీనివాస్‌లతో బాటు 32 రికగ్నైజుడు, రిజిష్టర్డు సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు.

**(1) ప్రమోషన్లు :**

- 292 ప్లస్ టు హైస్కూల్సులో ఇంటర్మీడియట్ విద్య బోధించడానికి 1752మందికి ప్రమోషన్లు ఇస్తారు.
- పిజిటి క్యాడర్ ప్రస్తుత సర్వీస్ రూల్సులో లేదు. పోస్టులు కేటాయింపు జరిగినా, వాస్తవంగా వాటి అప్‌గ్రేడేషన్ జరుగలేదు. కనుక ఈ ప్రమోషన్లు ఒక ఇంక్రిమెంట్ బెనిఫట్‌తో అడ్‌హాక్ పద్ధతిని ఇస్తారు.
- ఈ ప్రమోషన్లకు విద్యార్హతలతోబాటు సీనియార్టీని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. అయితే ప్రమోషన్ పొందగోరే వారికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించాలన్నది ప్రభుత్వ అభిప్రాయంగా ఉంది.
- సబ్జెక్టు వారీగా తెలుగు -253, ఇంగ్లీషు 253, గణితం - 196, ఫిజిక్స్ - 241, కెమిస్ట్రీ - 241, బోటనీ - 188, జువాలజీ - 188, కామర్స్ -62, ఎకనామిక్స్-62, సివిక్స్ -62మందికి ప్రమోషన్లు లభిస్తాయి.
- జిల్లాల వారీగా శ్రీకాకుళం -42, విజయనగరం-6, విశాఖపట్నం-71, తూర్పుగోదావరి-335, పశ్చిమగోదావరి-268, కృష్ణా -260, గుంటూరు-174, ప్రకాశం-95, నెల్లూరు -148, చిత్తూరు -236, కడప-92, కర్నూలు, అనంతపురం-13మందికి ప్రమోషన్లు ఇస్తారు.

**(2) స్కూలు అసిస్టెంటు, హెచ్‌ఎం, ఎంఇఓ ప్రమోషన్లు :**

- క్రొత్తగా సృష్టించిన 678 ఎంఇఓ పోస్టులు, ఖాళీగా యున్న పోస్టులతో కలిపి 1004మందికి ఎంఇఓలుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. అయితే ముందుగా విల్లింగ్ ఇచ్చిన హైస్కూలు హెడ్మాష్టర్లను ఎంఇఓలుగా ట్రాన్స్‌ఫర్ చేస్తారు. మిగిలిన ఖాళీలకు స్కూలు అసిస్టెంట్ల నుండి ప్రమోషన్ ఇస్తారు. అంటే గత సంవత్సరం ఇచ్చిన 5082 పోస్టులకు అదనంగా మరో 1000మందికి ప్రమోషన్లు ఇస్తారు.
- ఖాళీ అయిన హెచ్‌ఎం, స్కూలు అసిస్టెంట్ పోస్టులకు ప్రమోషన్లు ఇస్తారు. దీనికి గతంలో అనుసరించిన విధంగానే ముందస్తు ఆప్షన్ తీసుకుంటారు.
- గతంలో రిలింక్విష్ చేసి 1 సం॥ పూర్తి అయిన వారికి, గత సం॥ 70%, 30% ప్రమోషన్ల సందర్భం గా ఛాన్సు వదులుకున్న వారికి మరో అవకాశం కల్పిస్తారు.
- ప్రమోషన్‌కు ఆప్షను ఇచ్చిన వారిని, బదిలీలలో చివరన చేర్చి ప్లేసు కేటాయింపు చేస్తారు.

**(3) బదిలీలు :**

- వేసవి సెలవులలోనే ఉపాధ్యాయుల బదిలీలు చేపడతారు.
- బదిలీల చట్టం రూపొందిస్తే అసెంబ్లీ ఆమోదానికి సమయం పడుతుంది కాబట్టి, ముందుగా గత బదిలీ ఉత్తర్వులలో మార్పులు చేసి ఈ సం॥ బదిలీలు నిర్వహిస్తారు. తర్వాత బదిలీ చట్టం రూపొందిస్తారు.
- బదిలీలకు గరిష్టంగా 5 సం॥లు చాలు అని 1,2 సంఘాలు వాదించినప్పటికీ, మెజార్టీ సంఘాలు 8 సం॥లు ఉండాలని కోరాయి. కాబట్టి బదిలీలకు గరిష్ట పరిమితికి 8 సం॥ ఉంటుంది.
- వర్క్‌అడ్జస్ట్‌మెంట్, 117 జిఓ అమలు లేదా మరే కారణం చేతనైనా ఉపాధ్యాయుడు ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాల నుండి పోస్టు షిఫ్టు అయితే అట్టి వారికి పూర్వం పనిచేసిన పాఠశాల స్టేషన్ పాయింట్లు ఇస్తారు.
- 187 జిఓలో చేయవలసిన మార్పులు చెప్పడానికి ఉపాధ్యాయ సంఘాలకు 5 రోజులు గడువు ఇవ్వడం జరిగింది. ఆలోగా సంఘాలు తమ అభిప్రాయాలు తెలియజేయవలసి వుంటుంది.
- ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులను ఎవరి మేనేజిమెంట్లకు వారిని బదిలీ చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరారు. అయితే ఉన్న ఖాళీలను బట్టి మాత్రమే స్వంత మేనేజిమెంట్‌కు వెళ్లడానికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు.

**(4) సబ్జెక్టు కన్వర్షన్ :**

- రాష్ట్రంలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాష్టర్లు సుమారుగా 4,000మంది పనిచేస్తుండగా వారిలో 370మంది స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కన్వర్షన్ ఇచ్చారు. భవిష్యత్‌లో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పోస్టులు ఉండే అవకాశం లేదు. కాబట్టి మరోసారి స్కూలు అసిస్టెంట్ పోస్టులకు కన్వర్షన్ ఇచ్చేందుకు అవకాశం ఇస్తారు. అయితే, స్కూలు అసిస్టెంటుగా కన్వర్షన్ పొందిన వారికి మరల ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంగా వెళ్లేందుకు అవకాశం లేదు.
- ఒక సబ్జెక్టు నుండి మరొక సబ్జెక్టుకు కన్వర్షన్ పొందిన స్కూలు అసిస్టెంట్లకు మాత్రం వెనుకకు వెళ్లేందుకు ఒక అవకాశం ఇస్తారు. మరియు క్రొత్తగా కన్వర్షన్ కోరుకునే వారిని కూడా అనుమతిస్తారు.

**(5) మున్సిపల్ సర్వీస్ రూల్సు :**

మున్సిపల్ సర్వీసు రూల్సు డ్రాఫ్టుపై 7 సంఘాలు 21 ప్రతిపాదనలు ఇచ్చాయి. 21 అంశాలలో మెజార్టీ యుటియఫ్ ప్రాతిపాదించినవే ఉండడం గమనార్హం.

**యుటియఫ్ ప్రతిపాదనలపై స్పందన**

1. మున్సిపల్ సర్వీస్ యూనిఫైడ్స్ రూల్-2023ని మున్సిపల్ యూనిఫైడ్ సర్వీస్ రూల్స్-2023గా మార్పు చేస్తారు.
2. ఇప్పటికే మంజూరు అయి ఉన్న స్కూల్స్ సూపర్‌వైజర్, డివైఇఓ పోస్టులను పాఠశాల విద్యాశాఖకు అప్పగించాలని సిడిఎంఏకు వ్రాసారు.
3. మెథడ్ ఆఫ్ అపాయింట్‌మెంట్‌లో 30% ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేస్తారు.
4. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్‌లో పిహెచ్ కేటగిరీకి ఉన్న 4% రిజర్వేషన్ అమలు చేస్తారు.
5. స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)కు ఎంఏ (తెలుగు) అర్హత కలిగిన వారికి, స్కూల్ అసిస్టెంట్ (హిందీ)కు ఎంఏ (హిందీ) అర్హత కలిగిన వారికి నియామకాలు మరియు ప్రమోషన్లలో అవకాశం ఇస్తూ మార్పు చేయాలని కోరాము. కోర్టు పరిధిలో ఈ వివాదం ఉన్నందున తీర్పు వచ్చాక అమలు చేస్తారు.
6. స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లకు 3వ మెథడాలజీ ద్వారా అర్హతలు పొందిన వారికి అవకాశం ఇస్తారు. కాని సింగిల్ సబ్జెక్టు వారిని మాత్రం అవకాశం ఇవ్వరు.
7. కేటగిరీ 3లో సెకండరీ గ్రేడ్ టీచర్ నియామకానికి అర్హతలులో డిగ్రీ మరియు బిఇడి కూడా చేరుస్తారు.
8. డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లకు సంబంధించిన పాయింట్ (V)లో ఇప్పటికే 50 సం॥లు వయస్సు నిండి హెచ్‌ఎం అకౌంట్ టెస్ట్ పాస్ అయిన వారికి ఇఓ, జిఓ పరీక్షలు ఉత్తీర్ణులవ్వాలని నిబంధనల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరాము.
9. ప్రమోషన్స్ మరియు బదిలీలలో క్లాస్-1లోని కేటగిరీ-1 పోస్టులకు ఆర్‌డిఎంఏను మాత్రమే కమిటీ మెంబర్‌గా పేర్కొనాలి. అట్లే క్లాస్-2లోని కేటగిరీ-1 నుండి 14వరకు గల పోస్టులకు హెడ్ క్వార్టర్‌లోని మున్సిపల్ కమీషనర్ మాత్రమే మెంబర్‌గా ఉండేలాగున సవరణ చేయాలి. సమావేశాలకు మున్సిపల్ ఆథారిటీ తప్పనిసరి అనే నిబంధన తొలగించాలని కోరాం. దీనిని అంగీకరించలేదు.
10. యూనిట్ ఆఫ్ అపాయింట్‌మెంట్‌లో సంబంధిత రెవెన్యూ జిల్లా అని పేర్కొన్నారు. దీనిని కొత్త జిల్లాకు పరిమితం చేయాలి. లేదా సంబంధిత రెవెన్యూ డివిజన్‌గా మార్పు చేయాలని కోరాం. అంగీకరించలేదు.
11. మున్సిపల్ ఉపాధ్యాయులకు తగినన్ని అర్బన్ ఎంఇఓ, డివైఇఓ పోస్టులను సృష్టించి మున్సిపల్ ఉపాధ్యాయులే ప్రమోషన్లు పొందేలాగున తగిన నిబంధనలు చేర్చాలని కోరాం. సర్వీసు రూల్సు ఆమోదం పొందిన తర్వాత ఈ అంశాన్ని చేరుస్తారు.
13. మున్సిపల్ హైస్కూల్స్‌లో ప్లస్ టు కోర్సులను చేరుస్తూ మున్సిపల్ టీచర్లకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్స్ టీచర్స్‌గా ప్రమోషన్ పొందే అవకాశం కల్పించాలని కోరాం. అవసరం మేరకు +2 స్కూల్సు ఏర్పాటు చేసి పిజిటి ప్రమోషన్లు ఇస్తారు.
14. నాన్ టీచింగ్ సిబ్బందిని ఇవ్వాలని సిడిఎంఏకు వ్రాసారు. సిబ్బందిని సిడిఎంఏ ఇస్తే వారికి జీతాలు విద్యాశాఖ చెల్లిస్తుంది. ఇవ్వకపోతే కొత్తగా నియమిస్తారు.
15. మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయు విషయంలో న్యాయ సంబంధమైన అడ్డంకులు రాకుండా జాగ్రత్త వహించవలసిందిగాను, ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించుటకు విస్తృతమైన చర్చ జరిపి అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయం చేయవలసిందిగా కోరాము.
16. 66 రెవెన్యూ మండలాల్లో మున్సిపల్ స్కూలు ఎక్కువగా ఉన్నాయి. కనుక వాటిలో ఒక ఎంఇఓ పోస్టు మున్సిపల్ టీచర్లకు కేటాయించే అవకాశం ఉంది.
17. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనిచేసే టీచర్ల ఉమ్మడి సీనియార్టీ రూపొందిస్తారు.

**(6) యాప్‌లు :**

ఉపాధ్యాయులు యాప్‌లలో సమాచారం అప్‌లోడ్ చేయడంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరిగింది. ఉపాధ్యాయులపై భారం బాగా తగ్గించే విధంగా యాప్‌లను రీ-డిజైన్ చేసారు.

(1) **స్కూలు అటెండెన్స్ యాప్ :** దీనిలో 4 అంశాలు ఉంటాయి. (1) టీచర్స్ అటెండెన్సు (2) స్టూడెంట్ అటెండెన్సు (3) మధ్యాహ్న భోజన పథకం (ఎండిఎం) (4) బైజూస్ - టీచర్స్ అటెండెన్సు ఫేషియల్ యాప్ ద్వారా యధావిధిగా నమోదు చేస్తారు. దీనికి లీవు మేనేజ్‌మెంట్ జత చేయబడుతుంది. స్టూడెంట్ అటెండెన్సులో హాజరు కాని విద్యార్థులకు ఎదురుగా టిక్ చేస్తే చాలు. ఎండిఎంకు సంబంధించి ఎండిఎం తీసుకునే విద్యార్థుల సంఖ్య, చిక్కీలు, రాగిజావ ఎందరు తీసుకుంటున్నారు నంబరు నమోదు చేస్తే చాలు. త్వరలో ప్రతీ స్కూల్‌కు బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్ ఇస్తారు. అప్పటివరకు మాత్రమే బైజూస్ వివరాలు ఉపాధ్యాయులు నమోదు చేయాలి. తర్వాత బైజూస్ యాప్‌లో నమోదు టీచర్లు చేయనక్కర్లేకుండా ఆటోమేటిక్‌గా అప్‌లోడ్ అవుతుంది.

(2) **ఐఎంఎంఎస్ యాప్ :** అటెండెన్సు యాప్‌లో నమోదు చేసిన ఎండిఎం వివరాలు ఆటోమేటిక్‌గా డిస్‌ప్లే అవుతాయి. ఇండెంటు, స్టాకు వివరాలు మాత్రమే టీచర్లు నమోదు చేయాలి. టాయిలెట్లు శుభ్రతకు సంబంధించి అన్ని టాయిలెట్ల ఫోటోలు పెట్టనవసరం లేదు. 10% పెడితే చాలు. ఎండిఎంకు సంబంధించిన వివరాలు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగి (వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్) అప్‌లోడ్ చేస్తారు.

(3) **జెవికె యాప్ :** జెవికె యాప్ 2 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుంది. కిట్ మొత్తం ఒకేసారి ఇస్తారు కాబట్టి వివరాలు ఒకసారి నమోదు చేసి తల్లి బయోమెట్రిక్ వేయిస్తే సరిపోతుంది. అయితే బ్యాగ్స్, షూస్ క్వాలిటీ గుడ్ / బ్యాడ్ నమోదు చేయాలి. అవి చిరిగిపోతే రీప్లేస్ చేస్తారు. దానికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలి.

(4) **నాడు - నేడు యాప్ :** రాష్ట్రంలో 22000 స్కూల్సులో నాడు-నేడు సెకండ్ ఫేజ్ జరుగుతోంది. 122 స్కూలు మినహా మిగిలిన స్కూల్సులో సమస్యలు లేవు అని చెప్పారు. రాబోయే 2,3 నెలల్లో నిర్మాణాలు పూర్తి అవుతాయి కాబట్టి అంతవరకు యాప్‌లో వివరాలు నమోదు చేయాలి. రశీదులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలి.

**(తరువాయి 10వ పేజీలో)**

# నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ స్కూలు ఎడ్యుకేషన్ - 2023 డ్రాఫ్ట్



**ఎస్.కుమార్‌రాజా**
ప్రధాన సంపాదకులు
ఐక్యఉపాధ్యాయ

నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ ఫర్ స్కూలు ఎడ్యుకేషన్-2023 డ్రాఫ్ట్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఏప్రియల్ 6న విడుదల చేసింది.

ఈ డ్రాఫ్ట్‌పై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యారంగ నిపుణులు నుండి అభిప్రాయాలు కోరింది.

ఇది నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ స్కూలు ఎడ్యుకేషన్ ప్రీ డ్రాఫ్ట్ మాత్రమే అని జాతీయ స్టీరింగ్ కమిటీలో ఇంకా అనేక మార్లు చర్చించాల్సి ఉందని, స్టేట్ హోల్డర్స్ ఈ డ్రాఫ్ట్‌కు సంబంధించిన స్టేజెస్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్, కరికులమ్ ఏరియా, స్కూలు గవర్నెన్స్, ఎసెస్‌మెంట్ మొదలయిన అంశాలపై తమ ఫీడ్ బ్యాక్ పంపాలని తెలియజేసింది. అయితే ఈ డ్రాఫ్ట్ మొత్తంగా ఇంగ్లీషు భాషలోనే వున్నది.

న్యూ ఎడ్యుకేషన్ పాలసీ-2020కి ఫాలోఅప్‌గా ఈ నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ స్కూలు ఎడ్యుకేషన్ డ్రాఫ్ట్ డా॥ కస్తూరి రంగరాజన్ అధ్యక్షతన ఏర్పడిన నేషనల్ స్టీరింగ్ కమిటీ ఫర్ నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్స్ రూపొందించింది.




628 పేజీలతో ఉన్న ఈ నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ స్కూలు ఎడ్యుకేషన్-2023 డ్రాఫ్ట్‌లో ఉన్న ముఖ్యాంశాలు గురించి తెలుసుకుందాము.

ఈ డ్రాఫ్ట్ మొత్తంగా 5 భాగాలలో 25 విభాగాలుగా ఇవ్వబడింది.

**పార్ట్-ఏలో** "విద్య యొక్క లక్ష్యాలు, కరికులమ్ ఏరియాస్, స్కూలు స్టేజెస్, లెర్నింగ్ స్టాండర్డ్స్ మూడు చాప్టర్స్‌లో ఇవ్వబడింది.

**పార్ట్-బిలో** స్కూలు సబ్జెక్ట్స్, ఏరియాస్ 10 చాప్టర్స్‌లో ఇవ్వబడింది.

**పార్ట్-సిలో** విలువలు, ఇన్ఫర్మేషన్ & కమ్యూనికేషన్ టెక్నాలజీ, గైడెన్స్ & కౌన్సిలింగ్, పర్యావరణం వంటి క్రాస్-కటింగ్ థీమ్స్ 6 చాప్టర్లుగా ఇచ్చారు.

**పార్ట్-డిలో** స్కూలు కల్చర్ మరియు ప్రాసెస్ 2 చాప్టర్లుగా ఇచ్చారు.

**పార్ట్-ఇలో** విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి, ఉపాధ్యాయుల సాధికారత, అకడమిక్ & అడ్మినిస్ట్రేటివ్ ఫంక్షనీరు పాత్ర, క్రియేటింగ్, సపోర్టివ్ ఎకోసిస్టమ్ వంటి అంశాలు 4 చాప్టర్లుగా ఇవ్వడం జరిగింది.

**పార్ట్-బి చాప్టర్ 2.4లో....**

"న్యూ ఎడ్యుకేషన్ పాలసి-2020 విజన్ ఆధారంగా పాఠశాల విద్యా యొక్క కరికులమ్ 4 స్టేజీలుగా ప్రతిపాదించబడింది.

1. 3 నుండి 8 సం॥లు వయస్సు పిల్లలను ఫౌండేషన్ స్టేజ్‌గా నిర్ధారించడం జరిగింది. ఈ స్టేజ్ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ & ఎడ్యుకేషన్ (ఇసిసిఎ) సూత్రా లపై ఆధారపడి ఉంటుంది.
2. ప్రిపరేటరీ స్టేజ్ మూడు సంవత్సరాలు మరియు 3,4,5 గ్రేడ్స్ ఉంటాయి. ఈ స్టేజ్‌లో రాత పరీక్షలను సిఫార్సు చేయబడింది.
3. మిడిల్ స్టేజ్ మూడు సంవత్సరాలు మరియు 6,7,8 గ్రేడ్స్ ఉంటాయి.
4. సెకండరీ స్టేజ్ నాలుగు సంవత్సరాలు మరియు 9,10,11, 12 గ్రేడ్స్ ఉంటాయి.

చాప్టర్ 2.4.4లో 9,10 తరగతుల రూపకల్పన (డిజైన్) గురించి ప్రతిపాదనలు చేయడం జరిగింది.

దీని ప్రకారం విద్యార్థులు గ్రేడ్-10 పూర్తి చేయడానికి అందుబాటులో ఉన్న ఎనిమిది కరికులర్ ఏరియాలలో ప్రతి దానినుండి రెండు ఎసెన్షియల్ కోర్సులను పూర్తి చేయాలి. అంటే గ్రేడ్-9 మరియు 10లలో మొత్తం 16 ఎసెన్షియల్ కోర్సుల నుండి ఈ రెండు కోర్సులు ఎంపిక చేసుకోవాలి. ఆ ఎనిమిది కరికులర్ ఏరియాస్ హ్యుమానిటీస్, మాథమాటిక్స్, వొకేషనల్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆర్ట్స్, సోషల్ సైన్సెస్, సైన్సెస్, ఇంటర్ డిసిప్లినరీ ఏరియాస్‌గా ఉంటాయి. 10వ గ్రేడ్ ఫైనల్ సర్టిఫికేషన్ ప్రతి పరీక్ష క్యుములేటరీ రిజల్ట్‌పై ఆధారపడి ఉంటుంది.

అలాగే 11,12 తరగతుల రూపకల్పన (డిజైన్) గురించి కూడా ప్రతిపాదనలు చేయడం జరిగింది.

దీని ప్రకారం గ్రేడ్-12 పూర్తి చేయడానికి విద్యార్థులు ఎనిమిది కరికులర్ ఏరియాలలో 3 డిసిప్లేన్స్‌లో ఛాయిస్ బేస్డ్ కోర్సులను సెమిస్టర్ విధానంలో పూర్తి చేయవలసి ఉంటుంది.

చాప్టర్ 3.4.5లో విద్యార్థుల ఎసెస్‌మెంట్ గురించి ప్రతిపాదన లున్నాయి. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి ఫార్మటివ్ ఎసెస్‌మెంట్, సమ్మెటివ్ ఎసెస్‌మెంట్‌లు కొనసాగుతాయి.

**పార్ట్-ఇ చాప్టర్ 2లో....**

విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి గురించి ప్రతిపాదించబడింది.

సరైన పీపుల్ టీచర్స్ రేషియో విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధను పెంచుతుందని, దీనిని కేవలం సంఖ్యగా కాకుండా ఉత్తమ అభ్యసన ఫలితాలు సాధించే కొలతగా చూడాలని సూచించింది. క్వాలిఫైడ్

ఉపాధ్యాయులను నియమించడం ద్వారా పీపుల్ టీచర్స్ రేషియోను మెరుగు పరచాలని కూడా సూచించింది.

**చాప్టర్-3 సెక్షన్ 3.3లో**

ప్రీ సర్వీస్ టీచర్ ఎడ్యుకేషన్‌పై ప్రతిపాదనలు చేసింది. ఉపాధ్యాయుల డిమాండ్ మరియు సరఫరాను అంచనా వేయడం ద్వారా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రొగ్రామ్ కోర్సులను నిర్వహించాలని సూచించింది.

పాఠశాల విద్య యొక్క నాలుగు స్టేజిస్ రీస్ట్రక్చర్ అయ్యేంత వరకు నాలుగు స్టేజెస్ బోధించే ఉపాధ్యాయులు అందరూ టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్) నిర్వహణ కొనసాగించాలని సూచించింది. అలాగే ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్ కేవలం వ్రాత పరీక్షలకే పరిమితం కాకుండా మరింత కఠినమైన ప్రక్రియల ద్వారా అంతే ఇంటర్వ్యూ, క్లాస్ రూమ్ డిమానిస్ట్రేషన్ వంటి ప్రక్రియత ద్వారా చేపట్టాలని ప్రతిపాదించింది.

**సెక్షన్ 3.5లో**

పాఠశాల విద్య యొక్క అన్ని స్టేజెస్ నిర్వహణ క్లిష్టమైనవి కాబట్టి సమర్ధవంతమైన, అంకితభావంగల ఉపాధ్యాయులు అవసరం ఎంతైనా ఉన్నదని, అందువలన ఉపాధ్యాయుల జీతభత్యాలు, సర్వీసు కండీషన్స్ ఉపాధ్యాయ వృత్తిలో ఉండేవారిని నిలబెట్టుకునే విధంగా, ఆకర్షించే విధంగా వారి వృత్తి బాధ్యతలు, సామాజిక బాధ్యతలకు అనుగుణంగా రూపొందించాలని ప్రతిపాదించారు.

ఫౌండేషన్ స్టేజ్ నుండి సెకండరీ ఫీజు వరకు బోధించే ఉపాధ్యాయులకు స్టాండర్డ్ సర్వీస్ కండిషన్స్‌తో, వారి పని అవసరాలకు అనుగుణమైన సాలరీ స్ట్రక్చర్స్ కలిగి ఉండాలని ప్రతిపాదించింది. ఉపాధ్యాయులతో వారి కెరీర్‌లో అభివృద్ధి ఉండేలా పదోన్నతులు, జీతభత్యాల తదితర విషయాల్లో అభివృద్ధి చెందుతూ కొనసాగేలా అవకాశాలు ఉండాలని సూచించింది.

ఇంకా అనేక అంశాలు ఈ డ్రాఫ్ట్‌లో పొందుపరచడం జరిగింది.

628 పేజీలు ఉన్న ఈ డ్రాఫ్ట్‌ను మరింత క్షుణ్ణంగా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యారంగ నిపుణులు అధ్యయనం చేయవలసి ఉంది.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ దీనిపై జాతీయ స్టీరింగ్ కమిటీలో పలుమార్లు చర్చించాల్సి ఉందని, ఇది డ్రాఫ్ట్ మాత్రమే అని తెలిపినా విద్యార్ధులు, తల్లిదండ్రులకు ఇతర స్టేక్ హోల్డర్స్‌కు అర్ధం అయ్యే విధంగా ప్రాంతీయ భాషల్లో లేకపోవటం, అభిప్రాయాలు మెయిల్ ద్వారా పంపడానికి మరింత అవరోధంగా ఉంటుంది.

దేశ వ్యాప్తంగా జాతీయ విద్యా విధానం-2020ను నిరసిస్తూ ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్ఇపిపై సరైన నిర్ణయం లేకుండా జాతీయ కరికులమ్ ఫ్రేమ్ వర్క్ డ్రాఫ్ట్‌ను విడుదల చేయడం సరికాదు.

జాతీయ స్థాయి పాఠశాల విద్యా వ్యవస్థలో, జాతీయ విద్యా ప్రణాళికా చట్రంలో మార్పులు చేసే ముందు ఆయా రాష్ట్రాల్లో విద్యారంగ నిపుణులు, మేధావులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాలతో నేరుగా చర్చించి తగిన నిర్ణయాలు చేయాలని యుటియఫ్ అభిప్రాయ పడుతున్నది.

(10వ పేజీ తరువాయి)

## ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి సమావేశం

(5) **అకడమిక్ మానిటరింగ్ యాప్ :** ప్రస్తుతం ఉపయోగంలో లేదు అంటున్నారు.

- సోషల్ ఆడిట్, టీచ్ టూల్ యాప్‌లలో టీచర్లు నమోదు చేయనక్కర్లేదు
- ఈ-హాజార్, అభ్యాస్ యాప్స్ ప్రస్తుతం వినియోగంలో లేవు.

(6) స్కూల్సు పరిశుభ్రతపై టికెట్స్ ఇకపై ఉదయం 8.30-9.30 మధ్య, సాయంత్రం 3.00-4.00 మధ్య మాత్రమే రైజ్ అవుతాయి.

- ఆఫ్‌లైన్‌లో నమోదు చేస్తే సిగ్నల్ వచ్చాక ఆటోమేటిక్‌గా అప్‌లోడ్ అవుతాయి.
- ఉపాధ్యాయులు చేతి డబ్బు చెల్లించి కరెంటు బిల్సు పే చేయనవసరం లేదు. ప్రభుత్వం డబ్బులు ఎప్పుడు అకౌంట్‌లో వేస్తే అప్పుడు వాటి నుండి బిల్సు పే చేస్తే సరిపోతుంది. ఏ పాఠశాల కనెక్షన్ తొలగించినా వెంటనే అధికారులకు ఇన్‌ఫార్మ్ చేస్తే పునరుద్ధరింప చేస్తారు.

యాప్‌ల భారం తగ్గించినట్టు విద్యాశాఖ చెప్పినప్పటికి ఆచరణలో చూసిన తర్వాతనే అంగీకరిస్తామని స్పష్టం చేసాం.

(7) **టీచర్స్ ట్రైనింగ్ :**

- గత 6 ఏళ్లలో క్రొత్తగా ఉద్యోగంలో చేరిన 22,000 ఉపాధ్యాయులకు డైట్‌లలో శిక్షణ ఇస్తారు. ఈ ట్రైనింగ్ వేసవి సెలవుల్లోనే వుంటుంది.
- డిజిటల్ ఎడ్యుకేషన్‌పైన మొత్తం టీచర్లు అందరికీ శిక్షణ ఇస్తారు.

(8) **జెవికె కిట్స్ :**

- కిట్‌లో వస్తువులు అన్ని ఒకేసారి ఇస్తారు. కిట్స్ అన్నీ స్కూలు పాయింట్‌కే వస్తాయి. ఎవరూ ఎంఇఓ ఆఫీస్ నుండి తెచ్చుకోనవసరం లేదు. స్కూల్ పాయింట్‌కి కిట్స్ చేరిన తర్వాత క్వాలిటీ బాగున్న వాటినే హెచ్ఎం తీసుకోవాలి. లేనివాటిని తిరస్కరించవచ్చు. కిట్స్ వచ్చిన తర్వాత వాటి క్వాలిటీ యాప్‌లో నమోదు చేయాలి.
- బ్యాగులు, బూట్లు చిరిగిపోతే రీప్లేస్ చేస్తారు.

(9) **ఉయ్ లవ్ రీడింగ్ :**

- బడికి వెళ్లనవసరం లేదు. పిల్లలకు వాట్సాప్ చేస్తే చాలు
- బుక్స్ స్కూలు నుండే తీసుకోనవసరం లేదు. గ్రామానికి చెందిన లైబ్రరీ నుండి కూడా తీసుకోవచ్చు.
- పోస్టాఫీసు, రైల్వే స్టేషన్, రైతు భరోసా కేంద్రాలు, పాల కేంద్రాలు వంటివి సందర్శించి పరిశీలించమని విద్యార్థులకు అసైన్‌మెంట్ ఇవ్వాలి.
- వారు పరిశీలించిన అంశాలపై స్కూలు ప్రారంభించిన వెంటనే చిన్న చిన్న కాంపిటీషన్లు పెట్టి వారిని ప్రోత్సహించాలి.

**మిత్రులారా!**

బదిలీలు, ప్రమోషన్లు వేసవి సెలవులలోనే పూర్తి చేయాలని చెప్పాం. ఉపాధ్యాయుల బదిలీలకు ముందు ప్రభుత్వ సిఫారసు బదిలీలు చేయడం సరిగాదని గట్టిగా వాదన వినిపించాము. మున్సిపల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ వెంటనే ఆమోదం పొందేలా చేసి వారికి కూడా బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని చెప్పాం. పైన పేర్కొన్న అంశాలన్నీ అమలు జరిగి సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని అధికారులు చెప్పినప్పటికి ఆచరణలో వేచి చూడాలి. సమస్య పరిష్కారం కాకపోతే పోరాటానికి సిద్ధమై ఉండాలి.

# యుటియఫ్ ప్రాతినిధ్యాలు

**పాఠశాల విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై యుటియఫ్ రాష్ట్ర కమిటీ పాఠశాల విద్యాశాఖ మంత్రి, అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో పలు ప్రాతినిధ్యాలు చేయటం జరిగింది.**

**11.04.2023**

1998 డిఎస్‌సిలో క్వాలిఫై అయిన 4072మంది అభ్యర్థులను మినిమం టైమ్‌స్కేల్ పద్ధతిలో నియమించుటకు ఉత్తర్వులను జారీ చేసియున్నారు. పాఠశాల విద్యాశాఖ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా రోస్టర్ విధానం అనుసరించి నియామకాలు జరుపుట సాధారణంగా జరుగుతున్నది. అయితే ప్రస్తుతం జరుగుతున్న మినిమం టైమ్‌స్కేల్ టీచర్ల నియామకాలలో జిల్లా విద్యాశాఖాధికారులు రోస్టర్ విధానంలోగాక మెరిట్ లిస్ట్ ఆధారంగా నియామకాలు జరుపుతున్నారు. రోస్టర్ విధానం పాటించాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.

1998 డిఎస్‌సిలో క్వాలిఫై అయిన 4072మంది అభ్యర్థుల నియామకంలో జిల్లా విద్యాశాఖాధికారులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు రోస్టర్ విధానం పాటించునట్లు తగు ఆదేశములు జారీ చేయవలసిందిగా కోరుతూ పాఠశాల విద్యాశాఖ మాత్యులు బొత్స సత్యనారాయణ గారికి, పాఠశాల విద్యా శాఖ కమీషనర్‌కు ఏప్రియల్ 11న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**12.04.2023**

పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గారు పాఠశాలల పర్యటనల సందర్భంలో గుర్తించిన లోపాలపై అధికారులను ప్రశ్నిస్తున్నారు. కాని జిల్లా విద్యాశాఖాధికారులు ముఖ్యకార్యదర్శి గారు చెప్పారనే మిషతో పలు జిల్లాలలో ఉపాధ్యా యులను సస్పెండ్ చేయడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతున్నది.

కొందరు ఉపాధ్యాయులను సంబంధిత జిల్లా విద్యాశాఖాధి కారులు సరైన కారణాలు లేకుండానే సస్పెండ్ చేయడం జరిగింది. వీరిని వెంటనే విధుల్లోకి తీసుకునేలా జిల్లా విద్యాశాఖాధి కారులకు తగు ఆదేశములు ఇవ్వవలసిందిగా పాఠశాల విద్యాశాఖ మాత్యులు బొత్స సత్యనారాయణ గారికి ఏప్రియల్ 12న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**25.04.2023**

గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో స్థానిక గిరిజన మాతృబాష అభివృద్ధికి బాషా వాలంటీర్లను రూ.5000/-ల వేతనంతో నియమిస్తున్నారు. కాని, గడిచిన విద్యా సంవత్సరంలో బాషా వాలంటీర్లను రెన్యువల్ చేసియుండ లేదు. అలాగే 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించి బకాయిలు నిధులు లేని కారణంగా కొన్ని ఐటిడిఏలలో చెల్లించలేదు.

2023-24 విద్యా సం॥లో బాషావాలంటీర్ల నియామించుకునే విధంగా గిరిజన విద్యాశాఖకు తగు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా ఏప్రియల్ 25న స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్, సమగ్ర శిక్ష అభియన్ వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**25.04.2023**

మున్సిపల్ పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు డిడిఓ టైల్స్ ఇవ్వటంలో సిఎఫ్‌ఎంఎస్ చూపిన చొరవకు యుటియఫ్ అభినందనలు తెలియజేస్తున్నది. అలాగే పొజిషన్ ఐడిల మంజూరు త్వరితగతిన చేసినందుకు అభినందనలు. మున్సిపల్ కమీషనర్స్ నుండి ఉపాధ్యాయులను లాగౌట్ చేయడానికి మరియు ప్రధానో పాధ్యాయులు సెల్ఫ్ లాగిన్ కావటానికి అలాగే ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలల ఉపాధ్యాయులను మండల ఎంఇఓలు లాగిన్ చేయడానికి టెక్నికల్‌గా కొంత సమయం పట్టినందున ఏప్రియల్ నెల జీతాల బిల్లులు అప్‌లోడ్ చేయడానికి సమయం సరిపోలేదు.

కావున ఏప్రియల్ నెల జీతాల బిల్లులు అప్‌లోడ్ చేయడానికి అదనంగా గడువు పెంచవలసిందిగా ఏప్రియల్ 25న సిఎఫ్‌ఎంఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**27.04.2023**

అకడమిక్ విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా ఉపాధ్యా యులకు ఎదురవుతున్న పలు సమస్యలు మీ దృష్టికి తీసుకు వస్తున్నాము. సత్వర పరిష్కారం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

1. ప్రమోషన్ మరియు కన్వర్షన్ పొంది వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయులు చివరి పని దినములో ఏ పాఠశాలలో పనిచేయాలో స్పష్టత ఇవ్వగలరు.
2. పాఠశాలలో సర్‌ప్లస్ అయి వేరే పాఠశాలలో వర్క్అడ్జస్ట్‌మెంట్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయులు యధాతథ పాఠశాలకు వచ్చేటట్లుగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుచున్నాము.
3. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరుచున్నాము.
4. బదిలీలు, ప్రమోషన్లు వేసవి సెలవులు పూర్తి అయ్యేలోపు నిర్వహించాలని కోరుచున్నాము.
5. ఎయిడెడ్ ఉపాధ్యాయుల 62 సం॥ల పదవీ విరమణ వయస్సు పెంపుదల ఉత్తర్వులను డిటిఏ వారికి కమ్యునికేట్ చేయ వలసిందిగా కోరుతూ పాఠశాల విద్య కమీషనర్ వారికి ఏప్రియల్ 27న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**28.04.2023**

ఏప్రియల్ 29న తల్లిదండ్రుల మెగా సమావేశం పాఠశాలలో నిర్వహించి విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులు అందజేయాలని, విద్యార్థులు వెనకబడిన అంశాలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకు వెళ్ళాలని ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

ఎఫ్-4 పరీక్షలు ఏప్రియల్ 28న పూర్తి అవుతాయి. అలాగే ఉన్నత పాఠశాలలో ఎక్కువమంది ఉపాధ్యా యులు 10వ తరగతి స్పాట్ వద్ద 27వ తేదీ వరకు ఉన్నారు. అలాగే 10వ తరగతి పరీక్ష పేపర్లు రోజుకి 40కి మించి దిద్దడానికి అవకాశం లేని నిబంధనలు వున్నాయి. మరి పాఠశాలలో 150 నుండి 200పైగా పేపర్లు ఒకరోజులోనే దిద్దడం సాధ్యమా? భౌతికంగా ఉన్న వాస్తవ పరిస్థితులరీత్యా ఏప్రియల్ 29న ప్రొగ్రెస్ కార్డులు విద్యార్థులకు ఇవ్వడం సాధ్యం కాదు.

కనుక ఏప్రియల్ 29న ప్రొగ్రెస్ కార్డులు ఇవ్వాలనే ఉత్తర్వులను పున:సమీక్షించాలని కోరుతూ పాఠశాల విద్య కమీషనర్ వారికి ఏప్రియల్ 28న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**28.04.2023**

వేసవి సెలవులలో తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటుచేసి రకరకాల కృత్యాలను నేర్పించాలని ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

ఉపాధ్యాయుల వేసవి సెలవులలో విద్యార్థులచేత ఇలాంటి కృత్యాలు స్వచ్ఛందంగా చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. అలాగే రికార్డు అమలు చేయాలని చెప్పడం సరికాదని యుటియఫ్ అభిప్రాయం. ఉపాధ్యాయుల సర్వీస్‌లు వెకేషన్ డిపార్ట్‌మెంట్ కావున స్వచ్ఛందంగా, ఇష్టపూర్వకంగా చేసేటట్లు తగు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ పాఠశాల విద్య కమీషనర్ వారికి ఏప్రియల్ 28న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**04.05.2023**

గిరిజన ఆశ్రమ పాఠశాలలో సిఆర్‌టిలుగా 1776మంది పనిచేస్తున్నారు. 2023-24 విద్యా సం॥కి గాను ఈ సిఆర్‌టిలను రెన్యువల్ చేయడానికి (ఫైల్ నం.2043247) ఆర్థిక శాఖ అనుమతి కోసం వచ్చి యున్నది.

కావున గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న 1776 సిఆర్‌టిలను తిరిగి 2023-24 విద్యా సం॥లో రెన్యువల్ చేయవలసిన దిగా కోరుతూ ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శికి మే 4న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**04.05.2023**

ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌లో ఎస్‌పిపి-1 స్కేలు పొందుటకు తదుపరి ప్రమోషన్‌కు కావలసిన అర్హతలు అవసరమై ఉన్నవి. ఉపాధ్యాయులకు సంబంధించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు తదుపరి ప్రమోషన్ స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్నది. స్కూల్ అసిస్టెంట్‌కు డిగ్రీ మరియు బియిడి తత్సమానమైన విద్యార్హతలు కావలసి యుండును. లోగడ బియిడి అర్హత లేనివారికి పిఏటి (ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్ట్) పాస్ కావాలనే నిబంధన ఉన్నది.

పాఠశాల విద్యాశాఖ వారు పిఎస్ హెచ్‌ఎం (ప్రైమరీ స్కూల్ హెడ్మాష్టర్) పోస్టును సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రమోషన్ పోస్టుగా నిర్ణయించడమేకాక సదరు పోస్టును స్కూల్ అసిస్టెంట్ స్థాయి పోస్టుగా పరిగణిస్తూ సర్వీస్ రూల్స్‌లో చేర్చినారు. అయితే సదరు పోస్టుకు కావలసిన విద్యార్హతలు ఇంటర్ మరియు టిటిసి / డిఇడిగా వున్నవి. ఈ కారణం చేత ఇంటర్, డిఇడి విద్యార్హత గలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎస్‌పిపి-1 స్కేల్ మంజూరు చేయడం జరుగు తున్నది. అయితే మున్సిపల్, ఎయిడెడ్ మేనేజ్‌మెంట్లలో పిఎస్ హెచ్‌ఎం పోస్టు ప్రత్యేకంగా లేనందున అక్కడ పనిచేసే సెకండరీ గ్రేడ్ ఉపా ధ్యాయులకు మాత్రం ఇంటర్, డిఇడితో బాటు పిఏటి పాస్ అయినవారికి మాత్రమే ఎస్‌పిపి-1 స్కేలు మంజూరు చేస్తున్నారు.

చిత్తూరు జిల్లాలో గల పలు సబ్‌ట్రజరీలలో పిఏటి పరీక్ష పాస్ కానందున మండల పరిషత్‌లలో పనిచేసే సెకండరీగ్రేడ్ టీచర్లకు ఎస్‌పిపి-1 స్కేలు మంజూరు నిరాకరిస్తున్నారు. పిఎస్ హెచ్‌ఎం పోస్టు స్కూల్ అసిస్టెంట్ పోస్టుతో సమాన స్థాయి కలిగినది. కాబట్టి పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్‌కు కావలసిన విద్యార్హతలు ఇంటర్, డిఇడి ఉన్నవారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్‌పిపి-1 స్కేలు మంజూరు చేయవలసి ఉంటుంది.

కావున ఈ విషయాలను చిత్తూరు జిల్లా డిప్యూటీ డైరక్టర్ వారికి తగిన ఆదేశాలు మంజూరుచేసి సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు జరుగుతున్న నష్టాన్ని నివారించవలసిందిగా కోరుతూ రాష్ట్ర ఖజానా కార్యాలయం డైరక్టర్ ఆఫ్ ట్రజరీస్ వారికి మే 5న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**05.05.2023**

2022 ఏప్రియల్ 25న సిపిఎస్ రద్దు చేయాలని యుటియఫ్ వివిధ ఉపాధ్యాయ సంఘాలు పోరాటానికి పిలుపునిచ్చాయి. ఈ పోరాటంలో పాల్గొన్నందుకు 65మంది ఉపాధ్యాయులపై కేసులు బనాయించడం జరిగినది. గత సంవత్సరం చేసిన ఉద్యమానికి ఈ సంవత్సరం 2023 మే 8న కోర్టుకు రావాలని సమన్లు జారీ చేసియున్నారు.

కావున సిపిఎస్ రద్దు పోరాటంలో పాల్గొన్నందుకు 65మంది ఉపాధ్యాయులపై పెట్టిన కేసులతోపాటు, రాష్ట్ర వ్యాపితంగా పెట్టిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాల విద్యాశాఖా మాత్యులకి మే 5న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**05.05.2023**

బాపట్ల జిల్లా బల్లికురవ మండల ఎంఇఓ బి.వీరరాఘవయ్య ఉపాధ్యాయులను ఏకవచనంతో సంబోధించడం దిక్కున్న వారికి చెప్పుకోమని దుర్భాషలాడుతున్నారు. ప్రాతినిధ్యాలకు వెళ్ళిన సంఘాలను, ఉపాధ్యాయులను కనీసం సమస్యలు వినకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారు. వీరు గతంలో గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలం, బాపట్ల జిల్లా అద్దంకి మండలంలో పనిచేస్తున్న సందర్భంగా ఉపాధ్యాయుల నుండి డబ్బులు వసూళ్ళు చేయడం, అప్పు తీసుకుని తిరిగి చెల్లించకుండా వుండటం జరిగినది. దీనిపై శాఖాపరమైన ఎంక్వయిరీ చేసి 2 ఇంక్రిమెంట్స్ కట్ చేయాలని ఆదేశించియున్నారు. ఆ ఉత్తర్వులు అమలు జరుగలేదు. అమలు చేయవలసిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల బి.వీరా రాఘవయ్య తన వైఖరి సరిచేసు కోకపోగా మరింత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నారు.

ప్రస్తుతం పనిచేస్తున్న బల్లికురవ మండలంలో కూడా లక్షలు రూపాయలు దుర్వినియోగం చేసారని ఆరోపణలు ఉన్నాయి. వారిపై శాఖాపరమైన ఎంక్వరీ జరిపి, మండల విద్యా శాఖాధికారి బాధ్యత నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ కమీషనర్ & డైరక్టర్‌కు మే 5న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**05.05.2023**

2022 డిసెంబర్ 9న ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా రిక్వెస్ట్ బదిలీలు కోరుకున్న జిల్లాల మరియు అంతర్‌జిల్లా ఉపాధ్యాయులను రిలీవ్ చేయవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పోరాడి సాధించుకున్న పారదర్శక కౌన్సిలింగ్ విధానానికి భిన్నంగా ఈ ఉత్తర్వులు ఉన్నాయని యుటియఫ్‌గా భావిస్తున్నాము. అలాగే గత సంవత్సరం బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించ లేకపోయారు. రాబోయే విద్యా సంవత్సరానికి ముందే బదిలీలు నిర్వహించాలని ఉపాధ్యాయుల బలమైన ఆకాంక్షగా ఉన్నది. ఈ నేపథ్యంలో ఈ రకమైన రిక్వెస్ట్ బదిలీలకు అనుమతించటం సరికాదు.

కావున తక్షణం రిక్వెస్ట్ బదిలీల కోసం ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని, పారదర్శక పద్ధతిలో నిర్వహించే కౌన్సిలింగ్ విధానం ద్వారానే అన్ని రకాల బదిలీలు నిర్వహించాలని కోరుచున్నాము.

# సదస్సులు - సమావేశాలు

శ్రీకాకుళం

## సిపిఎస్ రద్దు చేయాలి

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటాలపై, సిపిఎస్ రద్దు అంశంపై రాజకీయ పార్టీలు తమ నిర్ణయాన్ని ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు పి.అప్పారావు అధ్యక్షతన నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏప్రియల్ 9న నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో సిపిఎస్ విధానాన్ని తీసుకొచ్చినప్పుడు వామపక్షాలు తప్ప మిగిలిన పార్టీలన్నీ అనుకూలంగా ఓటు వేశాయని గుర్తు చేశారు. 2004 నుంచి సిపిఎస్‌కు వ్యతిరేకంగా పాత పెన్షన్ విధానం కావాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీనిచ్చి, అధికారంలోకి వచ్చాక రద్దుకు వెనుకాడటం సరికాదని విమర్శించారు. దేశవ్యాప్తంగా సిపిఎస్ రద్దు పోరాటాలు ఉధృతమైన నేపథ్యంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తున్నట్లు కొన్ని రాష్ట్రాలు ప్రకటించి, జిఒలు విడుదల చేశాయని చెప్పారు. పాత పెన్షన్ విధానంలోకి వెళ్తే ఎన్ఎస్‌డిఎల్ లోని సొమ్ము తిరిగి రాదని కేంద్ర ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని నిర్వహించే సభలు, సమావేశాలకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడం సరికాదన్నారు. సిపిఎస్ రద్దు పోరాటాల సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను ఉప సంహరించుకోవాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, ఎస్.కిషోర్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఆఫీసు బేరర్స్ కె.వైకుంఠ రావు, ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి, కె.దాలయ్య, పి.సూర్యప్రకాశ రావు, జి.మాధవరావు, జి.సురేష్, హెచ్.అన్నాజీరావు, జి.శ్రీరామ చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం

## విద్య ప్రైవేటీకరణ సామాజిక న్యాయానికి విఘాతం

ప్రభుత్వం విద్యా రంగం బాధ్యత నుంచి తప్పుకొని ప్రైవేటీకరణ చేయడం వల్ల రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయానికి విఘాతం కలుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. విజయనగరం జిల్లా యుటిఎఫ్ ఆఫీసుబేరర్స్ సమావేశం జె. రమేష్ చంద్ర పట్నాయక్ అధ్యక్షతన స్థానిక ఎన్‌పిఆర్ భవన్‌లో ఏప్రియల్ 7న జరిగింది. ఈ సందర్భంగా ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చే నాటికి అక్షరాస్యత 12శానికి మించిలేదన్నారు. సామాజికంగా అణిచివేత కు గురయ్యే కులాలు అభివృద్ధి చెందడానికి ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాలలో సమాన అవకాశాలు ఇవ్వాలని రాజ్యాంగంలో నిర్దేశించారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు ప్రభావం వల్ల ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని ప్రవేటీకరణకు పూనుకొంటుందని విమర్శించారు. ఎన్ఇపిలో భాగంగా విద్య వ్యాపారమయం అవుతుందన్నారు. ఇన్ఇపి అమలుతో సామాజిక న్యాయం ఉండదని ఆవేదన వ్యక్తంచేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహన్ రావు మాట్లాడుతూ విద్యారంగంలో సంస్కరణల పేరుతో 3,4,5 తరగతులను హైస్కూల్లో విలీనం చేయడం వలన బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరం అవుతారని అన్నారు. కాబట్టి ఈ సంస్కరణలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, సహాధ్యక్షులు వి ప్రసన్నకుమార్, కోశాధికారి సిహెచ్ భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు కె.ప్రసాదరావు, పి.త్రినాధ, కేశవరావు, ఆర్‌వివి సూర్యారావు, పి.వాసు, సిహెచ్ తిరుపతి నాయుడు, జి.రాజారావు, వి.రాధాభవాని, బి. రామినాయుడు, ఎన్.సత్యనారాయణ, ఎ.శంకరరావు పాల్గొన్నారు.

ఏలూరు

## బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలు ఆదర్శనీయం

యూటీఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ అధ్యక్షులు ఆర్. రవి కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ ఆదర్శవంతమైన నాయకుడని ఆయన ఆశయాలు ఆచరణీయమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులను నమ్మించి మోసం చేసిందని, హక్కుల కోసం పోరాటం చేయకపోతే మనమేమీ సాధించుకొలేమని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూరేటి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఎంవీ శ్యాంబాబు, సహాధ్యక్షులు జీ వెంకటేశ్వరరావు, కోశాధికారి షేక్ ముస్తఫా అలీ, జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**పల్నాడు**

జిల్లా కార్యవర్గ సమావేశం మే 1న నర్సరావుపేటలో స్థానిక మున్సిపల్ హైస్కూల్‌లో జరిగింది. సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు యన్.కుమార్ రాజా ప్రసంగిస్తూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో విద్యారంగ సంస్కరణలను అమలు చేసే ముందు ఉపాధ్యాయ సంఘాలతో, విద్యావేత్తలతో చర్చించి వారి నుండి అభిప్రాయాలు సేకరించి అమలు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం.మోహనరావు, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి వాల్యా నాయక్, జిల్లా కార్యదర్శులు వి.రాజశేఖర్, రవి కుమార్, నాగేశ్వరరావు, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేస్తోందని యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ విమర్శించారు. ఏప్రియల్ 10న యుటియఫ్ నెల్లూరు జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు అధ్యక్షత వహించారు. కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోగా కాలయాపన చేస్తూ ఉద్యోగుల ఉపాధ్యాయుల ఓపికని పరీక్షిస్తున్నట్లుగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని పాదయాత్రలు చేసే సమయంలో హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన సిపిఎస్ గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పిఆర్‌సి అరియర్స్ బకాయిలు చెల్లించకపోగా రావలసిన మూడు డిఏలను ఇంతవరకు ప్రకటించ లేదన్నారు

యుటియఫ్ ఆధ్వర్యంలో జూన్ మాసంలో సిపిఎస్ రద్దు కొరకు 5000మందితో పెద్ద బహిరంగ సభ నిర్వహించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. వీటన్నింటిపై ప్రత్యక్ష ఆందోళనలకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ విలీనం పేరుతో ప్రాథమిక పాఠశాలలను మూసివేసిన పాఠశాలలో నాడు-నేడు పేరుతో రంగురంగులుగా తీర్చిదిద్దటం ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయటమేనన్నారు. ప్రాథమిక విద్య బలోపేతం చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చలపతి శర్మ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష, భవిష్యత్తు కర్తవ్యాలు, పోరాట కార్యక్రమాలు వివరించారు. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు ఎం.సి.అచ్చుయ్య, కోశాధికారి మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శులు, జిల్లాలోని కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

## సిపిఎస్ రద్దు చేయాలి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని చెప్పి నేడు మాట తప్పారని యుటియఫ్ రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి విమర్శించారు. నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మీగడ వెంకటటేశ్వరరెడ్డి విమర్శించారు. నగరి పట్టణ పరిధిలోని పిసిఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో బాబు రెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేయాలని, దేశ వ్యాప్తంగా ఉద్యమాలు ఊపందుకుంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం కమిటీ వేసి ఉద్యమాలను పక్కదోవ పట్టించిందని విమర్శించారు. విద్యాశాఖలో ఉన్న ఖాళీలను డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా సహాధ్యక్షులు పి.ఆర్.మునిరత్నం, జిల్లా కార్యదర్శులు మణిగండన్, కుప్పరాజు, శ్రీకృష్ణ, రూప, మునెయ్య, జనార్ధన్, సురేష్‌బాబు, సీతాంబర్‌రెడ్డి, దేశయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

## పదవ తరగతి మూల్యాంకనం రేట్లు పెంచాలి

పదవ తరగతి మూల్యాంకనం రేట్లు పెంచాలని, 60 ఏళ్ళు పైబడిన, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, అంగవైకల్యం గల వారికి మూల్యాంకనం విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.ఎల్లప్ప, ఎస్.ఎం.జయరాజు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 పిఆర్‌సి ప్రకారం ఒక పేపర్ వ్యాల్యూయేషన్ 6.60 పైసలు చెల్లించడం సమంజసం కాదని పిఆర్‌సి 2020 ప్రకారం మూల్యాంకనం రేట్లు పెంచాలని తెలిపారు. 60 యేళ్ళు పైబడిన వారికి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు పిఆర్‌సి వారికి మూల్యాంకనం విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మారెప్ప, జిల్లా సహాధ్యక్షులు రవి కుమార్, జీవి, ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, కార్యదర్శులు దావీదు, నవీన్ పాటి, నరసింహులు, లక్ష్మి దేవి, రాష్ట్ర కౌన్సిలర్స్ ఖాసీం, యెహోషువా తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో నిరసనలు

## అనకాపల్లి

### టీచర్లను భయబ్రాంతులకు గురి చేయడం తగదు

పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉపాధ్యాయులను భయబ్రాంతులకు గురి చేయడం తగదని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ గొంది చిన్నబ్బాయి అన్నారు. స్థానిక స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం వద్ద ఏప్రియల్ 25న భోజన విరామ సమయంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ ప్రకాష్ రాష్ట్రమంతా పర్యటిస్తూ ఎక్కడికక్కడ అధికారులను, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ లోపాలను ఉపాధ్యాయులపై నెట్టి వేయడం భావ్యం కాదన్నారు.

ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సుధాకర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పట్ల కక్ష సాధింపు ధోరణి విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కో చైర్మన్ సాయికుమార్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్ సన్యాసినాయుడు, కే రమణాజీ, కోశాధికారి కె.పరదేశి, కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాసరాజు, కే రాజు, సీనియర్ నాయకులు జి మధు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పాఠశాలల పర్యవేక్షణ సందర్భంగా ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ క్వీన్ మేరీ పాఠశాలలో స్పాట్‌కు హాజరైన ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉపాధ్యాయుల సస్పెన్షన్‌ను తీవ్రంగా ఖండించారు. ప్రిన్సిపల్ కార్యదర్శి వ్యవహార శైలిని తప్పుపడుతూ నినాదాలు చేశారు. ఉపాధ్యాయుల పట్ల కక్ష సాధింపు చర్యలకు దిగడం సరికాదన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి నాగేశ్వరరావు, ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, టి.రామకృష్ణ, డిటిఎఫ్ కో- చైర్మన్ ఎ.ధర్మేందర్‌రెడ్డి, ఎస్‌టియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఐవి రామిరెడ్డి, ఫ్యాప్టో కార్యదర్శి ఎం.కృష్ణ నాయకత్వం వహించారు.

## పశ్చిమగోదావరి

### ఉపాధ్యాయులపై కక్ష సాధింపు తగదు

**పాలకోడేరు :** పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ దుందుడుకు చర్యలను ఫ్యాప్టో తీవ్రంగా ఖండించింది. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక ఎంఆర్‌సిలో సోషల్ ఆడిట్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు సకాలంలో ఇవ్వలేదని, ఇచ్చిన పుస్తకాలూ విడతలవారీ ఇచ్చారని గుర్తు చేశారు. కొన్ని పుస్తకాలైతే విద్యా విద్యాసంవత్సరం ముగుస్తున్నా రాలేదని గుర్తు చేశారు. విజయనగరం జిల్లాలో ఉపాధ్యాయులు, అధికారులపై విధించిన అక్రమ సస్పెన్షన్లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయ రామరాజు, జిల్లా కార్యదర్శి కెఎస్ఆర్‌కె.ప్రసాద్, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.మహంకాళి, బి.పాండురంగారావు, శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాలకొల్లు:** ఉపాధ్యాయులపై విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి చర్యలను ఖండిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన స్థానిక ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె.రాజశేఖర్ మాట్లాడారు.

**కాళ్ల:** పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య అన్నారు. ఫ్యాప్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. లక్ష్మీనరసింహ పురం ప్రాథమికోన్నత పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.సీతాదేవి, కె.కృష్ణమూర్తి, ఎన్ఎ.నరసింహరాజు, పివిఎల్.గ్లోరీ, గీతావరలక్ష్మి, ఎస్.రామాంజ నేయులు, బి.వెంకట రత్నం, కె.భవానీప్రసాద్ పాల్గొన్నారు.

**యలమంచిలి:** పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి చర్యలను ఖండిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన మంగళవారం మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.క్రాంతికుమార్ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు సకాలంలో ఇవ్వలేదని, కొన్ని పుస్తకాలు ఇప్పటికీ ఇవ్వలేదని, దీనికి ప్రవీణ్‌ప్రకాష్, ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు ప్రసాద్, సరళ్ల లక్ష్మి, కుడిపూడి సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు, మల్లుల శ్రీధర్, చింత సత్యనారాయణ, గొర్రెల మాధవి పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులపై కక్ష సాధింపు తగదు - ఫ్యాప్టో

**పాలకొల్లు :** పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య చర్యలను ఫ్యాప్టో తీవ్రంగా ఖండించింది. పాలకొల్లు లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు ఏప్రియల్ 25న నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు కె.రాజశేఖర్ మాట్లాడుతూ.. పాఠ్య పుస్తకాలు సకాలంలో ఇవ్వకపోవడం, ఇచ్చిన పుస్తకాలు కూడా విడతల వారీగా డిసెంబర్ వరకు ఇవ్వడం, కొన్ని పుస్తకాలు విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇంకా ఇవ్వక పోవడం దారుణమన్నారు. విజయనగరం జిల్లాలో

అక్రమంగా సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను, అధికారులు సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో పిలుపులో భాగంగా బుధవారం సాయంత్రం పాత తాలూకా కేంద్రాలలో జరిగే నిరసన కార్యక్రమంలో మొత్తం ఉపాధ్యాయులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కె రాజశేఖర్, యు టి ఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు పాల్గొన్నారు.

## కడప

### విద్యారంగ వినాశకర నిర్ణయాలు ఉపసంహరించుకోవాలి

పాఠశాలల సందర్శన పేరుతో ఉపాధ్యాయులను వేధించడమే పనిగా పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కడప జిల్లా సెక్రటరీ జనరల్ మహమ్మద్ ఇర్షాద్ హెచ్చరించారు.

ఉపాధ్యాయుల పట్ల అధికారుల పట్ల పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా సాయంత్రం కడప కొత్త కలెక్టరేట్ కార్యాలయం వద్ద నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి గత కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలను సందర్శిస్తున్నారని, దీనిని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పక్షాన ఆహ్వానిస్తున్నామని, ఇదే సందర్భంలో ముఖ్య కార్యదర్శి స్థాయి అధికారి పాఠశాలలను సందర్శిస్తే గ్రౌండ్ లెవెల్ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించామని, అయితే అందుకు భిన్నంగా ముఖ్య కార్యదర్శి ఉపాధ్యాయులు మాత్రమే టార్గెట్ చేస్తూ సందర్శనలు సాగిస్తున్నారని ఆరోపించారు. సందర్శనల సందర్భంగా చిన్న చిన్న కారణాలు చూపి ఉపాధ్యాయులను అవమానించడం, వేధించడం, షోకాజు నోటీసులు జారీ చేయడం, సస్పెన్షన్ చేయడం నిత్య కృత్యంగా మారిందన్నారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్షుడు అబ్దుల్లా మాట్లాడుతూ గడచిన విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల చేత బోధన స్థానంలో నిరంతరం బోధనేతర కార్యక్రమాలు చేయించిన ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేదనే పేరుతో ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం, సస్పెన్షన్లు చేయడం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన ఐదారు నెలల వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సరఫరా చేయకపోతే ఉపాధ్యాయులు ఎలా బోధన సాగిస్తారో ప్రభుత్వం, అధికారులే సమాధానం చెప్పాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇలియాస్ భాషా, రుతు ఆరోగ్య మేరీ సుజాత రాణి విశ్వనాథ్ శ్రీనివాసులు దావుద్దీన్ కరిముల్లా గోపీనాథ్ మస్తానయ్య మస్తాన్ బాబు రాజేంద్ర సుబ్రహ్మణ్యం దేవతత్వం బాబు నరసింహారావు శివశంకర్ సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం

### చలో ఎంఇఓ కార్యాలయం

గిరిజన, మహిళా ఉపాధ్యాయులపై వివక్షత, కక్ష సాధింపు చర్యలకు చేపడుతున్న పార్వతీపురం ఎంఇఒ చర్యలు తీసుకోవాలని కోరుతూ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏప్రియల్ 9న చలో ఎంఇఒ కార్యాలయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు స్థానిక మండల విద్యాశాఖాధికారి సమస్యలను పరిష్కరించకుండా వేధిస్తూ తిప్పుతున్నారని అన్నారు. మండల విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారని, డిఇఒ, ఆర్‌జెడి స్పందించి వెంటనే చర్యలు తీసు కోవాలని, లేనిచో డిఇఒ కార్యాలయం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు చేపడతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వి.జ్యోతి, జిల్లా కార్యదర్శులు కె.భాస్కరరావు, ఎన్.శ్రీనివాసరావు, పి.వెంకటి నాయుడు, కె.మురారి, మండల నాయకులు వి.వసంత నాయుడు, బి.జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా

### అక్రమ సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు రద్దు చేయాలి

ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులను రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి మూల్యాంకనాన్ని బహిష్కరిస్తామని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు స్పష్టం చేసారు. కృష్ణా జిల్లాలో ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్లు, షోకాజ్ నోటీలును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రియల్ 6న మచిలీపట్నంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.

ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నతాధికారు లు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించ డాన్ని యుటియఫ్ స్వాగతిస్తుందన్నారు. పాఠశాలల పర్యవేక్షణ సందర్భంలో ఉపాధ్యాయుల లోపాలను గుర్తించి, తెలియజేయుటలో ఎటువంటి భిన్నాభిప్రాయం లేదన్నారు. అయితే లోపాలు సరిచేసే పేరుతో సస్పెండ్ చేయడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం సరి కాదన్నారు. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నా మని పేర్కొన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.ఎ.ఉమామహేశ్వరరావు, ఎస్.పి. మనోహర్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అనంతరం డిఇఓ కార్యాలయ సూపరింటెండెంట్లు పవన్ కుమార్, శ్రీనివాస రావులకు వినతిపత్రాలు అందజేసారు

ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.కనకరావు, జె.లెనిన్‌బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకరరావు, సహాధ్యక్షులు ఎం.డి.షౌకత్ హుస్సేన్, జిల్లా కోశాధికారి ఎం.వరప్రసాద్, జిల్లా కార్యదర్శులు పి.రవీంద్ర ప్రసాద్, ఎన్.వెంకటేశ్వరరావు, టి.సీతారామయ్య, అబ్దుల్ హబీబ్, టి.నాగేశ్వరరావు, టి.గంగరాజు, ఎల్.సుభాషిణి, ఎ.వి.వరలక్ష్మి, వి.రవిబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు పి.ప్రసాదరావు, కె.భగీరధ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావ్ ఫూలే జయంతి

**పశ్చిమగోదావరి**

## జ్యోతిరావుపూలే ఆశయాలు ముందుకు తీసుకుని వెళ్ళాలి

ఏప్రియల్ 11న మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పి.ఎస్.విజయరామరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి హాజరైనారు. వారు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేసారు. తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి "సత్యశోదక్ సమాజ్"ను ఏర్పాటు చేసారు. మహిళలు చదువుకోవడం నేరం అనే ఆ రోజులలో తన భార్య సావిత్రీబాయిపూలేకు చదువు నేర్పి భారత దేశపు మొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చి దిద్దినాడు. మహిళలు చదువుకోవడానికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పర్చి మహిళలు చదువుకునే అవకాశాన్ని కల్పించారు. పూలే దంపతుల ఆశయాలు ముందుకు తీసుకునిపోవడమే వారికి నిజమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు కె.ఎస్.రామకృష్ణ ప్రసాద్, సిహెచ్.కుమార్‌బాబ్జి, జి.రామకృష్ణంరాజు, డి.ఏసుబాబు, రాష్ట్ర కౌన్సిలర్ జి.వి.రామానుజ రావు, బి.నాగబాబు, బి.ఆర్.కె.స్వామి, జి.డి.భవాని ప్రసాద్, ఎం. శివరామరాజు, పి.సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఏలూరు**

## జ్యోతిరావుపూలే ఆశయ సాధనే ఆయనకు నిజమైన నివాళి

మహాత్మా జ్యోతీబా పూలే ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి 150 సంవత్సరాల క్రితమే నాటి సమాజంలో ఉన్నటువంటి సామాజిక అంతరాలను అధిగమించడం కోసం విశేష కృషి చేసిన మహాదార్శినికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఆయన ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అని షేక్ సాబ్జి గారు చెప్పారు. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా యుటియఫ్ ఏలూరు జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పమాల వేసిన అనంతరం సాబ్జి మాట్లాడుతూ జ్యోతిబాపూలే ఆశించినటువంటి సమసమాజ స్థాపన నేటికీ ఆదర్శనీయమని దానికోసం అందరూ కృషి చేయాలని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకుని పనిచేయాలని పిలుపు నిచ్చారు.

ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆర్ రవికుమార్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాన కార్యదర్శి పీవీ నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సామాజిక స్పృహతో పని చేస్తూ సామాజిక అంతరాల నివారణకు కృషి చేస్తుందని సందర్భంగా అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి మహిళల్లో సామాజిక చైతన్యానికి మారుపేరు, మహిళల సామాజిక చైతన్యానికి తన భార్యని ఒక ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన మహనీయుడు జ్యోతిబాపూలే జయంతిని యుటిఎఫ్ కార్యాలయంలో జరపడం మహిళలు ప్రత్యేకించి పూలేగారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సుభాషిని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి షేక్ ముస్తఫాలీ , కార్యదర్శులు ఎస్ సుధారాణి, ఈ.శివశంకర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. కనకదుర్గ ఏలూరు డివిజన్ శాఖల ప్రధాన నాయకత్వం ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించడం జరిగింది.

**గుంటూరు**

## సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హిందూ కాలేజీ సెంటర్లోని ఆయన విగ్రహానికి యుటియఫ్ గుంటూరు జిల్లా నివాళులర్పించుట జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కళాధర్, రాష్ట్ర ప్రచురణ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షుడు జి వెంకటేశ్వర్లు, ఏఎల్ శివ పార్వతి, జిల్లా కార్యదర్శులు సిహెచ్ ఆదినారాయణ, ఎండి షకీలా బేగం, ఎం గోవిందు,ఎం గురుబ్రహ్మం,కే రంగారావు, ఎం కోటిరెడ్డి,కే ప్రేమ్ కుమార్, మరియు రమేష్ పాల్గొన్నారు.

**కర్నూలు**

## భారత దేశపు తొలి సామాజిక విప్లవకారుడు

భారత దేశపు తొలి సామాజిక విప్లవకారుడు"జ్యోతిరావు పూలే" జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా యుటియఫ్ నాయకులు మాట్లాడుచూ, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికోసం అనేక సామాజిక ఉధ్యమాలు చేశాడు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు, బాలికల విద్యాభివృద్ధి కోసం పోరాటం సల్పాడు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించాడు. సమాజములో నర నరాన జీర్ణించుకుపోయిన అంటరానితనం, అస్పృశ్యతలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపాడు. తన సతీమణి సావిత్రీ భాయ్ పూలేకు విద్య నేర్పి, ఆమె ద్వారా బాలికా విద్య అభివృద్ధికి పాటుపడ్డాడు.

"గులాంగిరి" అనే పుస్తక రచన ద్వారా కులవ్యవస్థపై, మనువాద ధర్మాలపై, సతీసహగమనంపై, సామాజికరుగ్మతలపై నిరంతరం పోరాటం జరిపారు. సత్యశోధక్ సంస్థ ద్వారా "దీనబంధు "అనే పత్రికను నడిపిన "సామాజిక తత్వవేత్త, సామాజిక విప్లవకారునికి ఇవే మా జోహార్లు. ఎస్ఎం జయరాజు, రవికుమార్, హేమంత్ కుమార్, నవీన్ పాటి, యెహోశువ, కల్లూరు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

### బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

**నందవరం :** స్త్రీ విద్యకోరకు పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నందవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి.బి.అరుణ నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప మాట్లాడుతూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని అన్నారు.

### నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**ఎమ్మిగనూరు :** విద్యను పొందటం ద్వారా కుల రహిత సమాజాన్ని నిర్మించగలమని బోధించడమే కాకుండా భార్య సావిత్రి బాయిపూలేకు చదువు నేర్పి పాఠశాల పెట్టి అనేకమంది మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకు చదువు చెప్పించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్పలు ఆయన ప్రాధాన్యతను వివరిస్తూ మహాత్మ జ్యోతిరావు పూలే విద్య, సామాజిక హక్కులు అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అందాలన్నారు. ఆనాటి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అనేకమంది నాయకులు పోరాడినారు. నేటికి ఆనాటి దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండి కుల దురంకార దాడులు, హత్యలు జరుగుతున్నాయి. విద్యను కాషాయీకరణ చేస్తూ తన విద్యా విధానం పేరుతో సిలబస్‌ను మారుస్తూ అబద్దాల విద్యార్థుల మనసును మారుస్తున్నారన్నారు. నూతన విద్యా విధానం వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకో వలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లారి నాగరాజు, జిల్లా కార్యదర్శి దేవపాల్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కొలన్న, యం.రాజు, లక్ష్మన్న, వై.రామాంజనేయులు, ప్రసాద్, భాగ్యరాజు, సుధాకర్, రవికుమార్, గురుస్వామి, జి.బాబు, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం

### మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు సి.లింగమయ్య అన్నారు. వైతాళికుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, అంటరాని తనం, వివక్ష రూపుమాపాలంటే విద్య ద్వారానే సాధ్యమని నమ్మి, స్త్రీ విద్య కొరకు పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ సుబ్బరాయుడు, నగర ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు, రాప్తాడు మండల ప్రధాన కార్యదర్శి నాయుడు, అనంతపురం రూరల్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

**ధర్మవరం జోన్ :** యుటియఫ్ ఆధ్వర్యంలో పట్టణములో కాలేజీ సర్కిల్ గల జ్యోతిరావు పూలే విగ్రహానికి యు.టి.యఫ్. జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్.జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ అస్పృశ్యత, అంటరానితనాన్ని ఎండగట్టిన తొలి తరం సాంఘిక విప్లవకారుడు పులే, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు, మహిళా విద్యాభివృద్ధికి, మహిళా సాధికారతకు బాటలు వేసిన విద్యావేత్త, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు మహాత్మ జ్యోతిరావు పూలే కనుక ఆయన ఆశయాలను దీక్షగా తీసుకొని భావితరాలకు అభివృద్ధికి బాటలు వేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులు అంజినేయులు, లక్ష్మయ్య, గోపాల్ రెడ్డి, హెచ్.రామాంజనేయులు, సురేష్, అమర్ నాథ్ రెడ్డి, వి రామాంజనేయులు, నాగేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఉరవకొండ ప్రాంతీయ కార్యాలయం రిజిస్ట్రేషన్

యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయము ఉరవకొండ నందు సొంత భవన నిర్మాణం కొరకు శ్రీ కరిబసవ స్వామి గవి మఠం వెనక వైపు సి.వి.వి.నగర్ నందు గల 1.5 సెంట్ల స్థలము కొనుగోలు చేయడం జరిగినది. దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఏప్రియల్ 12న ఉరవకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తి అయినది.

ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగమయ్య గోవిందరాజులు గారు జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి గారు జిల్లా కార్యదర్శి సంజీవ్ కుమార్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ గారు ఉరవకొండ జోన్ యూటీఎఫ్ మండల నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

స్థానిక ప్రాంతీయ శాఖల నాయకులు జయరాములు, శేఖర్, శ్రీనివాస గుప్తా, శ్రీనివాసులు, ఉమాపతి, రాజశేఖర్, శ్రీధర్, రఘు, వన్నూరు స్వామి, బండయ్య, నాగరాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. హాజరు కావడం జరిగినది.

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : ikyopadhyaya1975@gmail.com



**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు వేసవి సెలవుల ముందు రోజు పాఠశాలకు హాజరయ్యారు. రీ ఓపెనింగ్ నుండి నాలుగు రోజులు సెలవు కావాలంటే పెట్టుకో వచ్చా ? ఒక రోజుకే అనుమతి ఇస్తామంటున్నారు.

**- బి రవి కుమార్,** కోనసీమ

**జవాబు** : ఆంధ్రప్రదేశ్ సెలవనిబంధనల ప్రకారం వెకేషన్ ను సంపాదిత/ అర్ధ జీతపు /జీత నష్టపు/ కమ్యూటెడ్ సెలవుతో కలిపి వాడుకోవచ్చు. వెకేషన్ మరియు సంపాదిత సెలవు కలిపి 120 రోజులు మించకూడదు. కావున నాలుగు రోజులకు సెలవు మంజూరు చేయవచ్చు.

**ప్రశ్న** : ఒక రికార్డు అసిస్టెంట్ సర్వీస్ రెగ్యులరైజేషన్ మరియు ప్రొ బేషన్ డిక్లరేషన్ కొరకు ఫిబ్రవరి మాసంలో జిల్లా పరిషత్‌కు పంపగా, ఆ సంవత్సరములో సర్వీస్ వెరిఫికేషన్ నమోదు చేయలేదని వెనుకకు తిప్పి పంపారు. సరైనదేనా ?

**- బి. నాగేశ్వరరావు,** గుంటూరు

**జవాబు** : సరి అయినది కాదు. ఆర్థిక శాఖ మెమో నెం. 8388/ 515/ఎఫ్ ఆర్.II/2011-1, తేదీ.21-1-2012 ప్రకారము సర్వీస్ వెరిఫికేషన్ ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో నమోదు చేయవలసి ఉంటుంది. మీరు ఫిబ్రవరి మాసంలోనే పంపినందున తిప్పి పంపడం సరి అయింది కాదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు సస్పెండ్ అయి 8 నెలలు దాటింది. అతనికి అర్ధజీతపు సెలవు వేతనంతో సమానంగా సబ్సిస్టెన్స్ అలవెన్స్ చెల్లిస్తున్నాము. వారికి హెచ్. ఆర్.ఏ. చెల్లించవచ్చా నిలిపివేయాలా?

**- కె. సీతారామమూర్తి,** నెల్లూరు

**జవాబు** : చెల్లించవచ్చు. ఆర్థిక శాఖ మెమో నె 47710బిఏ / 245/ఏ 2/అడ్మిన్.II/98, తేదీ 4-1-1999 ప్రకారం సస్పెన్షన్ లో ఉన్నవారికి కాల పరిధితో సంబంధం లేకుండా హెచ్.ఆర్.ఏ., ఇతర అలవెన్సులు చెల్లించ వచ్చు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు జీత నష్టపు సెలవులో ఉంటే సంపాదిత, అర్ధ జీతపు సెలవులను ఎలా నమోదు చేయాలి?

**- ఎస్. కిషోర్ కుమార్,** శ్రీకాకుళం

**జవాబు** : (1) ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనల నందలి నిబంధన 8 ప్రకారం అతని జీత నష్టపు సెలవు కాలంలో పదో వంతు సంపాదిత సెలవు లో తగ్గించి జమ చేయాలి. (2) ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు నిబంధన 13 ఏ ప్రకారం జీత నష్టపు సెలవులో ఉన్నప్పటికీ అర్ధ జీతపు సెలవును యధాతధంగా జమ చేయాలి

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుని సర్వీసులో ఉండగానే చనిపోయారు. చనిపోయే తేదీ నాటికి ఆమె వయస్సు 58 సంవత్సరాలు. ఆమె భర్తకు కుటుంబ పెన్షన్ ఏ విధంగా చెల్లిస్తారు ?

**- ఎల్. రమణ,** అమలా పురం

**జవాబు** : జిఓ ఎంఎస్ నెంబర్ 2 తేదీ17.1.2022 ప్రకారము సర్వీస్ లో ఉండగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఆమె చనిపోయిన తేదీ నుండి 10 సంవత్సరముల వరకు లేదా ఆమెకు 67 సంవత్సరములు వచ్చేవరకు ఏది ముందైతే అప్పటివరకు ఆమె ఉద్యోగ విరమణ చేస్తే వచ్చే పెన్షన్ చెల్లిస్తారు. ఆ తదుపరి ఆమె చివరి మూలవేతనంలో30 శాతం కుటుంబ పెన్షన్‌గా చెల్లిస్తారు.

**ప్రశ్న** : ఏపీ జి ఎల్ ఐ చివరి ప్రీమియం ముగిసిపోయిన తర్వాత కూడా రెండు నెలలు ప్రీమియం మినహాయించడం జరిగింది. అదనంగా చెల్లించిన ప్రీమియం తిరిగి చెల్లిస్తారా ?

**- ఎస్ వి ఎన్ రెడ్డి,** కడప

**జవాబు** : పాలసీ పరిపక్వత చెందిన తరువాత మీరు చివరి చెల్లింపుకు దరఖాస్తు చేసుకుంటే మీకు రావలసిన సొమ్ముతో పాటు అదనంగా చెల్లించిన ప్రీమియం కూడా తిరిగి చెల్లిస్తారు. అయితే అదనంగా చెల్లించిన ప్రీమియం కు బోనస్ చెల్లించరు.


## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

# డా॥ బాబు జగ్జీవన్ రావ్ జయంతి

**విశాఖపట్నం**

డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ లో గల డాక్టర్ బాబు జగజీవన్ రావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోయుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ కొమ్మొజు శ్రీనివాసరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్, జిల్లా సహాధ్యక్షులు ఎం రామకృష్ణ జిల్లా కోశాధికారి కే రాంబాబు జిల్లా కార్యదర్శి రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

### బడుగు బలహీన వర్గాలకు బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు అమోఘం

బడుగు బలహీనవర్గాలకు బాబు జగజ్జీవన్ రావ్ అందించిన సేవలు మరవు రానివని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపి మూర్తి అన్నారు. భీమవరం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ 155వ జయంతి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ఎస్. విజయ రామరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బి.గోపీమూర్తి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమర యోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా బడుగు బలహీన వర్గాలకు సేవ చేశారన్నారు. 40 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలు క్యాబినెట్ మంత్రిగా చేసి పేద ప్రజలకు విశేషమైన కృషి చేశారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన ఆశయాల అమలులో నియంతృత్వ విధానాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. దేశంలోని పేద, బడుగు బలహీన వర్గాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు కుమార్ బాబి, రామకృష్ణ ప్రసాద్, రామకృష్ణంరాజు, త్రిమూర్తులు, శ్యామ్యూలురాజు, శ్రీనివాస్, గోవింద్, అబ్రహం. స్వామి.మోహనరావు, శ్రీనివాస్, భవాని ప్రసాద్, పాట్సన్ పాల్,. వామన, కుమార స్వాత్తు, రతన్, పాషా, కృపావరం పాల్గొన్నారు.

**కర్నూలు**

### జగ్జీవన్ రామ్‌కు నివాళులు

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన విగ్రహానికి యుటియఫ్ నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.ఎం.జయరాజు, జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు మారెప్ప, ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా నాయకులు యెహోషువా, మద్దిలేటి, తిమ్మన్న, హనుమంతు, కాంతారావు తదితరులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆయశయ సాధనకు పాలకులు కృషి చేయాన్నారు.

**అనంతపురం**

డా॥ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యస్ వి వి రమణయ్య అధ్యక్షులు సి లింగమయ్య ప్రధాన కార్యదర్శి వి గోవిందరాజులు ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు గంగాధర పవన్, శేషప్ప మరియు సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర మరియు యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

**శ్రీసత్యసాయి**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి పురస్కరించుకొని ధర్మవరం కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలుపెరుగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు నిర్వహించిన ప్రతి మంత్రిత్వ శాఖకు ప్రత్యేక ముద్ర వేసి గొప్పతనాన్ని తీసుకువచ్చిన మహనీయులు గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం యుటిఎఫ్ జోన్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, లక్ష్మయ్య, రాంప్రసాద్, బిల్లే రామాంజనేయులు, హెచ్ రామాంజనేయులు,ఆదిరెడ్డి, అమర్ నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, అమర్నాథ్ రెడ్డి, వి. రామాంజ నేయులు, నాగేశ్వర్ రెడ్డి, హరిశంకర్, కృష్ణ తేజ, వేణుగోపాల్, శ్రీధర్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

మెయిల్ : ikyopadhyaya1975@gmail.com

# దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి

శ్రీకాకుళం

### ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శకులు రామిరెడ్డి

ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శకుడు, విద్యారంగా సంక్షేమానికి అలుపెరుగని పోరాటాలు చేసిన వ్యక్తి దాచూరి రామిరెడ్డి అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, ఎస్.కిషోర్‌కుమార్ తెలిపారు. నగరంలోని యుటిఎఫ్ కార్యాలయం లో రామిరెడ్డి ఏడో వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ముందుగా రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవైనా పోరాట పంథాను ఎంచుకొని పోరాటాల ద్వారానే ఫలితాలు సాధించుకోవచ్చని నిరూపించిన మహనీయుడు రామిరెడ్డి అని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి.శ్రీరామ్మూర్తి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గిరిధర్, జిల్లా కార్యదర్శి హెచ్.అన్నాజీరావు, పి.సూర్యప్రకాశరావు, జి.సురేష్, జిల్లా నాయకులు ఎల్.కోదండ రామయ్య, కె.వెంకటరావు, టి.రవి సారథి, జి.విశ్వనాథం, ఎ.వి. రమణ, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

**టెక్కలి :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి డి.రామిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పోరాట పంథాని కొనసాగించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కురమాన దాలయ్య అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో రామిరెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

ఈ సందర్భంగా ప్రస్తుత తరుణంలో ఆయన పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పాలవలస ధర్మారావు, తమ్మినేని వైకుంఠరావు, డి.లక్ష్మీనారాయణ, పొట్నూరు జగదీష్, మారం కుమారస్వామి, రోణంకి విజరుకుమార్, బమ్మిడి ఆరుణకుమార్ పాల్గొన్నారు.

తూర్పుగోదావరి

### ఎస్‌టిఎఫ్‌ఐ వ్యవస్థాపకుడు దాచూరి రామిరెడ్డి

యు.టి.ఎఫ్ నిర్మాత ఎస్. టి. ఎఫ్. ఐ .వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి మే 2వ తేదీన యుటియఫ్ హోమ్ రాజమహేంద్రవరం నందు అధ్యక్షులు పి.జయకర్ ఆధ్వర్యంలో జరిగింది.

క్రమశిక్షణకు, అలుపెరుగని పోరాట పటిమకు, ఆదర్శ వంతమైన నాయకత్వానికి, గర్వం ఎరుగని సాధారణ జీవితానికి మారుపేరైన ఉద్యమ సింహం యుటిఎఫ్ సూర్యుడు కామ్రేడ్. దాచురి రామిరెడ్డి గారు అని, ఆయన చేసిన సేవలను ఉపాధ్యాయులు ఎప్పటికీ మరువరని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ప్రధాన కార్యదర్శి ఏ. షరీఫ్ మాట్లాడుతూ దాచూరి. రామిరెడ్డి గారి ఆశయాలను ఉపాధ్యాయులు ముందుకు తీసుకెళ్లాలని, పోరాటంలో ఉద్యమంలో వెనకడుగు వేయకుండా, హక్కుల సాధనకై విద్యా రంగ పరిరక్షణకై ఉపాధ్యాయులు నడుము బిగించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు విజయ్ గౌరి, కార్యదర్శులు శ్రీమణి సుబ్బారావు ,రమేష్ బాబు, రవి బాబు ప్రకాశ రావు, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి

### రామిరెడ్డి జీవితం ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితం

అమరజీవి దాచూరి రామిరెడ్డి తన జీవితాన్ని ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితం చేసారని ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అన్నారు. భీమవరంలో యుటియఫ్ జిల్లా కార్యాలయంలో అమరజీవి దాచూరి రామిరెడ్డి జిల్లా స్థాయి వర్ధంతి వేడుక మే 2న నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.ఎస్.విజయరామరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన షేక్ సాబ్జీ మాట్లాడుతూ రామిరెడ్డి ప్రజలతో మమేకమై పేద పిల్లల విద్య కోసం పాటుపడ్డారని తెలిపారు. ఉమ్మడి శాసనమండలి సభ్యునిగా, శాసన మండలి రద్దు అయి మళ్లీ పునరుద్దరించిన తరువాత తిరిగి టీచర్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన గౌరవ వేతనం ప్రజా ఉద్యమాలకు ఇచ్చి, ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళ స్థలాలను నిరాకరించిన ఆదర్శ ప్రాయులని కొనియాడారు.

యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షునిగా, ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసారని గుర్తు చేసారు. ప్రజా సమస్యలపై శాసన మండలిలో అనేక సమస్యలను లేవనెత్తి, ప్రభుత్వంతో పోరాడేవారన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రామభద్రం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మార్కండేయ, అసోసియేట్ అధ్యక్షులు రాజశేఖర్, శ్రీదేవి, కోశాధికారి పట్టాభి రామయ్య, క్రాంతి కుమార్, లక్ష్మి నారాయణ, జయకుమార్, సాయిరామ్, రామకృష్ణంరాజు, రామకృష్ణ ప్రసాద్, యేసుబాబు, రామానుజరావు, రాజ్యలక్ష్మి, పద్మావతి పాల్గొన్నారు.

ఏలూరు

## దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ

యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత దాచూరి రామి రెడ్డి గారి ఏడవ వర్ధంతి సభ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం ఏలూరులో జిల్లా అధ్యక్షులు ఆర్. రవికుమార్ గారు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పాల్గొన్నారు తాచూరి రామిరెడ్డి గారి చిత్రపటానికి పూలమాల తో ఆవిష్కరించారు .సబ్జి మాట్లాడుతూ దాచేరి రామి రెడ్డి గారు ఉపాధ్యాయ ఉద్యమ రెండవ తరం నాయకుడని ఆయన నిబద్ధత కలిగిన నిస్వార్థమైన నేతని ఆయన నాయకత్వంలో ఈ గ్రూపింగ్ స్కేల్స్ పై ఆధారపడిన ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ తీసుకురావడంలో ఆయన కృషి మరువలేని తెలియజేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిని జిల్లా కోశాధికారి ముస్తఫాలి జిల్లా కార్యదర్శులు ఈ శివశంకర్ ఎన్. రాంబాబు ఎస్. సుధారాణి జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ రంగమోహన్ జిల్లా మండల నాయకత్వం పాల్గొన్నారు.

బాపట్ల

## ఉద్యమ నేత దాచూరికి ఘన నివాళి

**మార్టూరు రూరల్:** ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన ఉద్యమ నాయకుడు దాచూరి రామిరెడ్డి ప్రతి ఉపాధ్యాయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని యూటీఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు అన్నారు. మే 2న యుటిఎఫ్ మార్టూరు శాఖ అధ్యక్ష కార్యదర్శులు బండారు ఆదినారాయణ, పోపూరి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు దాచూరి రామిరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ బాపట్ల జిల్లా కార్యదర్శి కందిమళ్ల రవిబాబు, గరిమిడి శ్రీనివాసరావు, వేణు, కట్ల రంగస్వామి, షేక్ మౌలాలి, సూర్యప్రకాష్, షేక్ షబ్బీర్, నారాయణరెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మేదరమెట్ల:** యుటిఎఫ్ వ్యవస్థాపకులు, శాసనమండలి మాజీ సభ్యులు, దివంగత దాచూరి రామిరెడ్డి ఏడో వర్ధంతి కార్యక్రమాన్ని మేదరమెట్లలో మంగళవారం యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి హరిబాబు మాట్లాడుతూ రామిరెడ్డి యుటిఎఫ్ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండలకార్యదర్శి కంచర్ల పోతురాజు, వెంకటేశ్వరరెడ్డి, ఓ శ్రీనివాసరావు, బొనిగల శ్రీనివాసరావు, భక్తరాజ్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం

## దాచూరి సేవలు మరువలేనివి

**దర్శి :** యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా అమరజీవి దాచూరి రామిరెడ్డి సేవలు మరువలేనివని యుటిఎఫ్ సీనియర్ నాయకుడు అట్లూరి రామారావు తెలిపారు. యుటిఎఫ్ కార్యాలయంలో దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి యుటిఎఫ్ అధ్యక్షుడు మీనిగ శ్రీను అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జెవి.సుధాకర్, వక్తలు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి యుటిఎఫ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో వెలిగెత్తి చాటేవారన్నారు. తొలుత రామిరెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రోశయ్య, పెంచలయ్య, ఖాశిం, రామారావు, ప్రసాదరావు, రామాంజనేయులు, రామిరెడ్డి, భాస్కరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెల్లూరు

## ఉపాధ్యాయ ఉద్యమ నేత దాచూరికి ఘన నివాళి

ఉపాధ్యాయులు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకొనే నేపథ్యంలో చేపడుతున్న ఉద్యమాల సందర్భంగా ఉపాధ్యాయులపై నమోదు చేస్తున్న కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. మే 2న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ ఉద్యమ నేత దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు వివి శేషులు అధ్యక్షత వహించారు. దాచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘాలు పెట్టుకోవడం, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయడం తమ హక్కులన్నారు. అటువంటి హక్కును ప్రభుత్వం కాల రాసేందుకు ప్రయత్నిస్తే తాము సహించమన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని ఆర్భాటంగా హామీలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ దిశగా ఆలోచన ప్రభుత్వం చేయడం లేదన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగ సంస్కరణల పేరుతో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేయడం మంచిది కాదన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలన్నారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు పి.బాబురెడ్డి, శ్రీహరి, కొండా చారిలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరతరం పని చేస్తూ ఉపాధ్యాయ ఉద్యమాలను నిర్మించిన దాచూరి రామిరెడ్డి నేటి తరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.వి.శేషులు, చలపతిశర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, ఎ.విజయకుమారి, కోశాధికారి ఎ.మురళీధరరావు, సురేంద్రబాబు, కె.నాగిరెడ్డి, ఎస్.కె. ఖాజావలి, జి.దయాకర్, బి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కందుకూరు:** దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి కార్యక్రమం కందుకూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో డిఆర్ఆర్ విజ్ఞాన భవన్‌లో జిల్లా కార్యదర్శి పి.మురళీకృష్ణ అధ్యక్షతన మే 2న జరిగింది. ముఖ్య అతిథిగా యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు, జెవివి నాయకులు టివివి కృష్ణకుమార్, సిహెచ్.ఉమామహేశ్వరరావు, మక్కేన రమేష్, తిరుపతి స్వామి, జి.మాధవరావు, కామేశ్వరరావు, ఓవి రమణయ్య, ఎస్.విప్రనారాయణ, ఎన్.వెంకటేశ్వర్లు, ఆరికట్ల శ్రీనివాసరావు, టి.సరోజిని, ఎస్.ప్రసన్న మొ॥ వారు హాజరై మాట్లాడారు. దాచూరి రామిరెడ్డి ఆశయ సాధనలో కృషి చేయాలన్నారు.

**పొదలకూరు :** యుటియఫ్ భవనంలో మే 2న దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దాచూరి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దాచూరి జీవిత విశేషాలను యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.వెంకటేశ్వర్లు వివరించారు.

**తిరుపతి**

## ఉద్యమ నేత దాచూరికి ఘన నివాళి

దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి సందర్భంగా తిరుపతి యుటియఫ్ జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ముత్యాలరెడ్డి, జిల్లా కార్యదర్శులు అవనిగడ్డ పద్మజ, సి.సురేష్, నాయకులు రామకృష్ణ, మోహన్ రెడ్డి, ఎస్.కె.భాషా, మునిరామయ్య, పరందామ రెడ్డి, బండి యామిని, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

**అన్నమయ్య**

## దాచూరికి ఘన నివాళి

**పీలేరు :** తూర్పు రాయలసీమ మాజీ శాసనమండలి సభ్యులు దివంగత దాచూరి రామిరెడ్డికి పీలేరు యుటిఎఫ్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. దాచూరి 7వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం పీలేరు యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు సమావేశమై దివంగత నేతకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామిరెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక వర్గాలకు ఎనలేని సేవ చేశారని, ఎమ్మెల్సీగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, సమాజ శ్రేయస్సుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డి కోరారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రీ గ్రూప్ స్కేల్, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కేల్స్ లాంటి ఎన్నో మహోన్నతమైనటువంటి అంశాలను ఉద్యోగులకు సాధించిపెట్టిన గొప్ప నాయకుడన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రాధాకృష్ణ, చంద్రశేఖర్, శివారెడ్డి, అక్రం బాష, విజరు, సంగారెడ్డి, ఈశ్వర మహేంద్ర, నారాయణ నాయుడు, మునిరెడ్డి, మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటరమణ, దేవేందర్ రెడ్డి, మహేంద్ర, వేణుగోపాల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**కడప**

## ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శకుడు దాచూరి

దాచూరి రామిరెడ్డి ఏడవ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కడప యుటిఎఫ్ భవన్ లో దాచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి గారు ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని ప్రభుత్వాలు ఏవైనా పోరాట పంథాను ఎంచుకొని పోరాటాల ద్వారానే ఫలితాలు సాధించుకోవచ్చని నిరూపించిన మహనీయుడు దాచూరి అని వారు తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టి ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేల్స్ ఇప్పించడంలోనూ, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కేల్ మంజూరు లోనూ ఎంతో ముందు చూపుతో వ్యవహరించి వాటిని సాధించిపెట్టిన ఘనత దాచురికే దక్కుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్బాబు అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, ఏజాస్ అహ్మద్ నాయకులు దేవదత్తం, శ్యాంసుందర్, జహీర్ అబ్బాస్, సి వి ఎస్ ఎన్ బాబు, అబ్దుల్ గని, జావీద్, ప్రకాష్ బాబు, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

## ఉపాధ్యాయ ఉద్యమానికి దాచూరి రామిరెడ్డి సేవలు అంకితం

**డోన్ :** ఉపాధ్యాయ ఉద్యమానికి దాచూరి రామిరెడ్డి సేవలు అంకితం అని రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నర్సింహులు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి, జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.ఎస్.బాబు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, మండల గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డిలు అన్నారు. మంగళవారం డోన్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట నందు దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దాచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి.వై.సుబ్బారాయుడు, రాజశేఖర్,అబ్దుల్ లతీఫ్,సర్వజ్ఞ మూర్తి,క్రిష్ణ నాయక్, రఘునాయక్, చంద్రమోహన్, రాజా కుల్లాయప్ప, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

## ఆదర్శనేత దాచూరి రామిరెడ్డి

**ఎమ్మిగనూరు :** ఆదర్శ ఉపాధ్యాయ ఉద్యమ నేత దాచూరి రామిరెడ్డి అని, ఆయన జీవితాన్ని ప్రతి ఉపాధ్యాయుడూ స్ఫూర్తిగా తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప తెలిపారు. మే 2న ఉపాధ్యాయ ఉద్యమ నేత దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో రామిరెడ్డి గారు చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో నేటితరం

ఉపాధ్యాయులు పని చేయాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్, ఆడిట్ కమిటీ సభ్యులు కొలన్న, మల్లికార్జున, సీనియర్ నాయకులు రాఘవేంద్ర, మాదన్న, కె.నాగరాజు, ఎం.రాజు, లక్ష్మన్న, భాగ్యరాజు, ప్రసాద్, జి.బాబు, నాగేశ్వరరావు, పెద్దారెడ్డి, చిన్న ఎల్లప్ప, మాధవస్వామి పాల్గొన్నారు.

**అనంతపురం**

### దాచూరి పోరాట స్ఫూర్తి ఆదర్శం

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై దాచూరి రామిరెడ్డి పోరాటం నేటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి కోటేశ్వరప్ప తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆధ్వర్యంలో దాచూరి రామిరెడ్డి ఏడవ వర్ధంతి సభను అనంతపురం జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు లింగమయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోటేశ్వరప్ప ప్రసంగించారు. ఉపాధ్యాయులు సమాజంలో తలెత్తుకుని తిరిగేలా చేసిన మహనీయుడు దాచూరి రామిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాన్ని రాష్ట్రంలోనే కాకుండా కలిసివచ్చే ఇతర రాష్ట్రాలల్లోనూ నిర్మించారని చెప్పారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.గోవిందరాజులు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి ఉపాధ్యాయ వత్తితో పాటు వైద్యవత్తి కూడా నేర్చుకుని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.గోవిందరాజులు, అధ్యక్షులు రమణయ్య, సీనియర్ నాయకులు జిలాన్, గంగాధర, శేషప్ప, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీసత్యసాయి**

### అమరజీవి దాచూరి రామి రెడ్డి గారి ఉద్యమ స్ఫూర్తే ఉపాధ్యాయ లోకానికి దిక్సూచి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రాంతీయ కార్యాలయం ధర్మవరం నందు అమరజీవి దాచూరి రామి రెడ్డి గారి ఏడవ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా అధ్యక్షులు శెట్టిపి .జయచంద్రారెడ్డి గారి అధ్యక్షతన జరిగినది. యూ.టి.ఎఫ్ ఉద్యమ నిర్మాత ఎస్. టి .ఎఫ్. ఐ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, పూర్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, దాచూరి రామి రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయులు సమాజంలో తలెత్తుకొని బ్రతుకుతున్నారంటే ఆయన పోరాట స్ఫూర్తి, కార్యదక్షత వలన జరిగిందన్నారు.

ఈ కార్యక్రమం లో ఆంజనేయులు, రామకృష్ణ నాయక్, రాంప్రసాద్, గోపాల్ రెడ్డి, హెచ్. రామాంజనేయులు, నాగేశ్వర రెడ్డి, వి. రామాంజనేయులు తదితరులు పాలుగోన్నారు.

**భవన ప్రారంభోత్సవం**

## ఉద్యమ, విజ్ఞాన కేంద్రంగా రూపుదిద్దాలి

**గుంటూరు చేబ్రోలు :** ఉద్యమ, విజ్ఞాన కేంద్రంగా ఉపాధ్యాయ భవన్‌ను రూపొందించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. చేబ్రోలులో యుటిఎఫ్ మండల శాఖ కార్యాలయం (ఉపాధ్యాయ భవన్)ను కె.ఎస్.లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు మే 1న ప్రారంభించారు.

ఈ సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు ఐ.శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభకు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కె.ఎస్.లక్ష్మణరావు, ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ సామాజిక స్పృహ కలిగిన సంఘమని, ఉపాధ్యాయ సమస్యలతో పాటు ఉత్పత్తికి మూల కేంద్రమైన అశేష కార్మిక, రైతు సమస్యలపైనా స్పందించాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణానికి కృషి చేసిన యుటిఎఫ్ మండల కమిటి నాయకులకు, సారథ్యం వహించిన జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరావును అభినందించారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కుసుమ కుమారి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో గుంటూరు, తెనాలి, పొన్నూరులో యుటిఎఫ్ కార్యాలయాలు ఉన్నాయని, చేబ్రోలు ప్రాంతంలో ఉపాధ్యాయ భవన్ నిర్మాణం అభినందనీయమన్నారు.

రాష్ట్ర ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ యుటిఎఫ్ పట్ల ఉపాధ్యాయులకు ఉన్న నమ్మకం, అభిమానం వెలకట్టలేనిదని అన్నారు. దానివల్లే కార్యాలయాల నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఉద్యమాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కళాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ప్రభుత్వ దాడిని ఉద్యమాల ద్వారానే తిప్పికొట్టగలమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో దీప్తి పబ్లికేషన్స్ అధినేత ఎ.ఆంజనేయులు, యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రమేష్‌బాబు, డి.నాగేశ్వరరావు, నాయకులు కె.పార్వతి, ఎం.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, అన్నపూర్ణ, విజయరాజు, సహదేవుడు, జెవివి నాయకులు ఎల్.వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డా॥ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

శ్రీకాకుళం

## హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పూర్వపు ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్ శర్మ అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యాన 'ఉద్యమాలు-నిర్బంధాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన చేసే శక్తులపై ప్రభుత్వాలు నిర్బంధాలు ప్రయోగిస్తున్నాయని విమర్శించారు. నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడడం ద్వారానే హక్కులను కాపాడుకోగలమని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పదేళ్లలో రిజర్వేషన్లు అవసరం లేకుండా సమాజం ముందుకు పోతుందని ఆశించారని, అన్నిరకాల అంతరాలు తగ్గకపోగా మరింత పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక అంతరాలు తగ్గకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదన్నారు.

సామాజిక న్యాయం - ఆర్థిక విధానాలు అనే అంశంపై నిర్వహించిన సదస్సులో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వరంగంలో విద్య ఉండడం ద్వారానే సామాజిక న్యాయం అమలవుతుందన్నారు. ఎన్ఇపి-2020 విధానం వల్ల విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణ, మతతత్వీకరణ, ప్రయివేటీకరణ జరుగుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్కరణలు శరవేగంగా అమలు చేస్తోందని చెప్పారు. దీనివల్ల పాఠశాలలు, ఉపాధ్యాయుల పోస్టులు తగ్గిపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగంలో విద్య ఉండడం ద్వారానే విద్యలో సామాజిక న్యాయం అమలవు తుందన్నారు. సదస్సులో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, ఎస్.కిషోర్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా కోశాధికారి బి.శ్రీరామ్మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.ఉమాశంకర్, జెవివి ప్రధాన కార్యదర్శి జి.గిరిధర్, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురం

## రాజ్యాంగంపై పాలకుల దాడి

రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెనెక్కుతున్న పాలకులు అదే రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. ఏప్రియల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక లయిన్స్ కళ్యాణ మండపంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ విజరు కుమార్ అధ్యక్షతన 'రాజ్యాంగం-సామాజిక న్యాయం- విద్య' అనే అంశంపై సదస్సు జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ మన దేశంలో నాయకులు అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు తప్ప రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేయడం లేదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నేడు ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలోని అన్ని కులాలకు రాజకీయ, సామాజిక, విద్య, ఉపాధి అన్ని రంగాల్లో సమాన న్యాయం జరిగేలా చేయడమే సామాజిక న్యాయమని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్ మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు హక్కులను హరించి, పోరాటం చేసే వారిపై నిర్బంధాలను ప్రయోగించి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నాయని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మురళి మోహన్ రావు మాట్లాడుతూ విద్యా రంగం ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే బడుగు బలహీన వర్గాలు అందరికీ విద్య అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రముఖ కవి రచయిత గంట్యాడ గౌరు నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగంపై దాడి జరిగితే ప్రశ్నించి పోరాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భాస్కరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అశోక్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంట జ్యోతి, జెవివి నాయకులు మహేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి యామ్మల మన్మధరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

## మహనీయులకు కులాన్ని ఆపాదించకండి

మానవ సమాజ ప్రగతికి అడ్డుగా ఉన్న కులం, మతం, ప్రాంతీయ భావనలను తుంగలోకి తొక్కే లక్ష్యంతో సంఘాన్ని సంస్కరించిన జ్యోతిరావ్ పూలే, అంబేద్కర్‌లకు కులాన్ని ఆపాదిస్తూ కుల నాయకులుగా చూడొద్దని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు.

యుటియఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రియల్ 18న అంగరలో పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాల ముగింపు సభలో వెంకటేశ్వర్లు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ ప్రసగించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్‌లు వ్యక్తి ఆరాధనకు, కుల వ్యవస్థకూ వ్యతిరేకమని, కుల నిర్మూలన కోసం తమ జీవితాలను త్యాగం చేసారని గుర్తు చేసారు. వారిని, వారి సిద్ధాంతాలనూ ఆచరించడమే ఘనమైన నివాళి అన్నారు.

